# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

16.10.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 116 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## బీసీ ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ది లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కేటీఆర్ 03



బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు.






# రూ.139 కోట్ల భూమి సేఫ్

- ఆక్రమణలపై హైడ్రా యాక్షన్
- 19,878 గజాల స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు

**హైదరాబాద్, అక్టోబర్15 :** కబ్జా కోరల్లో చిక్కుకున్న సుమారు రూ.139 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని బద్వేల్, ఉప్పర్ పల్లి గ్రామాల్లోని జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లలో ఆక్రమణలకు గురైన నాలుగు పార్కు స్థలాలకు సంబం ధించి 19,878 గజాల భూమికి అధికారులు విముక్తి కల్పించారు. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 పేరుతో హుడా అప్రూవల్తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్లో పార్కులు కబ్జాకు గురయ్యాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగి నట్టు హైడ్రా నిర్ధారించింది.

మిగతా 2 లో



## ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే 04
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ
- ధర్మాసనం అసహనం



04

## నేడు ఏపీకి మోదీ

శ్రీశైలం మల్లికార్జునిడిని దర్శించుకుంటానని ట్వీట్

13,400 కోట్ల పనులకు శంకుస్థాపన అని మోదీ తెలుగులో పోస్ట్

## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

- ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా
- ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా
- జాగృతి జనం బాట చేపట్టిన కవిత 03
- పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు





## కాందహార్‌లో పాక్ వైమానిక దాడులు

### 12మంది అఫ్గన్ పౌరుల మృతి

కాందహార్ ప్రావిన్స్‌లోని పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో 12మందికి పైగా ఆఫ్ఘన్ పౌరులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇది తాలిబన్ - పాకిస్థాన్ దళాల మధ్య తాజాగా కాల్పులకు దారితీశాయి. దీంతో రెండు పాత మిత్రదేశాల మధ్య వైరం తీవ్రతరమైంది. 02





## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం 02

## తొలి తెలుగు గాయని అస్తమయం

- హైదరాబాద్‌లో రావు బాలసరస్వతి తుదిశ్వాస
- అనేక చిత్రాల్లో పాట పాడిన ఘనత 02



## అంతరిక్ష మిషన్లలో ఏఐ

- రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉ పయోగం
- ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడి

అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు.

04





# మల్లోజుల టీం లొంగుబాటు

54 ఆయుధాలతో సహా లొంగిపోయిన 61 మంది మావోయిస్టులు

## గడ్చిరోలిలో సీఎం సమక్షంలో సభ

- ఆయా వ్యక్తులపై ప్రకటించిన రివార్డుల అందజేత
- మల్లోజుల తదితరుల లొంగుబాటు
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్‌గడ్ సీఎం ముందు లొంగిపోతారని ప్రచారం

**నాగపూర్/హైదరాబాద్, అక్టోబర్ 15:** మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ సహా 61మంది మావోయిస్టులు మంగళవారం మహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. కాగా, బుధవారం గడ్చిరోలిలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో సభ ఏర్పాటు చేసి వారిని మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన మావోయిస్టులు అందరూ మొత్తం 54 ఆయుధాలను ఒక్కొక్కరుగా ముఖ్యమంత్రికి అందజేశారు. అనంతరం పలువురు మావోయిస్టులకు ప్రకటించిన రివార్డులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ.. మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటు హర్షణీయమని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన వేణుగోపాల్ ఆయుధాలు అప్పగించి రాజ్యాంగం పరిధిలో పని చేస్తామని ప్రకటించారు. కాగా సీఎం ఎదుట లొంగిపోయిన సమయంలో మల్లోజుల చేతిలో భారత రాజ్యాంగం మరాఠీ ప్రతిని పట్టుకుని కనిపించారు. కాగా లొంగిపోయిన వారిలో ఇదరు ఎస్ఐడ్సీఎంలు, 10మంది

మిగతా 2 లో

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
2 కరీంనగర్ గురువారం 16 అక్టోబర్ 2025



# శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

## ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్ 15:** తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా–పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించ నున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.

# నేడు ఆంధ్రప్రదేశ్‌కు మోదీ

## శ్రీశైలం మల్లికార్జునిడిని దర్శించుకుంటానని ట్వీట్

## 13,400 కోట్ల పనులకు శంకుస్థాపన అని మోదీ తెలుగులో పోస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

# తొలి తెలుగు గాయని అస్తమయం

## హైదరాబాద్‌లో రావు బాలసరస్వతి తుదిశ్వాస



**హైదరాబాద్, అక్టోబర్15:** తెలుగులో తొలి నేపథ్య గాయని రావు బాలసరస్వతి (97) కన్నుమూశారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 1928లో జన్మించిన బాలసరస్వతి తన ఆరేళ్ల వయసు నుంచే పాడటం ప్రారంభించారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. తనకు పాట అంటే ప్రాణమని పలు ఇంటర్వ్యూల్లో తెలిపారు. అయితే వివాహం అయ్యాక పాటకు దూరమయ్యారు. మళ్లీ 1974లో భర్త మరణానంతరం పాడటం ప్రారంభించారు. దక్షిణాదిలో తొలి నేపథ్య గాయనిగా తెలుగు సినిమాకు లలిత సంగీతాన్ని పరిచయం చేసింది బాలసరస్వతినే. తొలి తెలుగు సోలో గ్రామ్‌ఫోన్ రికార్డు కూడా ఆమెదే. "నా జీవితం ఓ అసంపూర్ణ కీర్తన. పాడుతూ పాడుతూ మధ్యలోనే ఆగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు. మరో జన్మంటూ ఉంటే గాయనిగానే పుడతాను. ఈసారి మాత్రం పెళ్లి, పాట.. ఈ రెండింటిలో ఏది కావాలని అడిగితే పాటే కావాలంటాను. పాటతోనే నా జీవితమంటాను" అని బాలసరస్వతి గతంలో ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

## పవన్ కల్యాణ్, బాలకృష్ణ సంతాపం..

"సరస్వతి కన్నుమూశారని తెలిసి చింతించా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. లలిత సంగీతంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, ఆకాశవాణిలో ఎన్నో గీతాలు ఆలపించారు. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాల సరస్వతి మృతి కలచివేసిందని బాలకృష్ణ అన్నారు. తెలుగు, తమిళ చిత్రాల్లో నటి, గాయనిగా మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

# రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

## 4 పార్కులకు విముక్తి కలిగించినట్లు వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 15:** హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. బద్వేల్–ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లో కబ్జాకు గురైన 4 పార్కులకు విముక్తి కల్పించింది. 19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 హుడా అప్రూవల్ పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జా జరిగినట్లు నిర్ధరించారు. ఈ క్రమంలో బుధవారం ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ప్రహరీలు నిర్మించుకుని వేసిన షెడ్లు, రూమ్‌లను తొలగించారు. అనంతరం ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.

# మావోయిస్టు అగ్రనేత మల్లోజుల టీం లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి



డీవీసీఎంలు, టెక్నికల్ విభాగం ఇన్చార్జి, కంపెనీ–10 కమాండర్ తదితరులు ఉన్నారు. అప్పగించిన ఆయుధాల్లో 8 ఏకే–47, 9 ఇన్సాస్, 3 ఎస్సెల్లార్, 2 కార్బైన్ రైఫిళ్లు సహా ఇతర రకాలు ఉన్నాయి. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.




# పాతనేరస్థుడి ఘాతుకం

## మహిళపై అత్యాచారం..ఆపై హత్య

**మెదక్,అక్టోబర్15 :** ఎలాగూ జీవితఖైదు పడటం ఖాయం.. రెండు రోజుల్లో జైలుకెళ్లాల్సిందే.. ఈ లోపు మళ్లీ తప్పు చేస్తే పోయిదేముందిలే అనుకున్నాడో పాత నేరస్తుడు. బరితెగించి ఓ మహిళను కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో అత్యాచారం చేశాడు. అనంతరం చిత్రహింసలు పెట్టి చంపేశాడు. మెదక్ జిల్లాలో కూలీ పని ఇప్పిస్తానని నమ్మించి తీసుకెళ్లి హత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఈ సంచలన విషయం బయటపడింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర్ నాయక్ సంగారెడ్డి జిల్లా అంబోజిగూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో మెదక్‌లో ఓ మహిళను అత్యాచారం చేసి చంపేశాడు. దీనితో పాటు ఫకీర్ నాయక్‌పై మరో ఏడు కేసులు ఉన్నాయి. ఇందులో హత్యాచారం కేసు విచారణ ఇటీవల ముగిసింది. అక్టోబర్ 13వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు. అందులో తనకు ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయమని తెలిసిపోయింది. ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయం కాబట్టి జైలుకు వెళ్లేలోపు తన కోరికను తీర్చుకోవాలని అనుకున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం మెదక్‌లోని కూలీల అడ్డా వద్ద పని కోసం ఎదురుచూస్తున్న మెదక్ జిల్లా కొల్చారం మండలానికి చెందిన గిరిజన మహిళపై కన్నేశాడు. పని ఉందని మాయమాటలు చెప్పి ఆమెను బస్సులో ఏడుపాయల కమాన్ వద్దకు తీసుకొచ్చాడు. అక్కడ ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి.. తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. అందుకు ఆ మహిళ నిరాకరించడంతో ఆమెను ఓ చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేశాడు. అనంతరం కర్ర, రాయితో ఆమెను కొట్టాడు. మహిళ చనిపోయిందని భావించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం బాధిత మహిళను ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ చుట్టుపక్కలఉన్న సీసీ టీవీ కెమెరా ఫుటేజీలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో మెదక్ బస్టాండ్ సమీపంలోని ఓ వైన్‌షాప్ వద్ద పాత నేరస్థుడు ఫకీర్ నాయక్‌ను పోలీసులు గుర్తించారు. అనుమానంతో మంగళవారం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని ఒప్పుకున్నాడు. పాత కేసులో ఎలాగూ శిక్ష పడుతుందని తెలిశాకే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టానని ఫకీర్ ఒప్పుకున్నాడు.

# ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్15 :** ఆన్‌లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళితో పాటు రాబోయే పండుగల సందర్భంగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ఈ కామర్స్ వెబ్‌సైట్లు, మాల్వేర్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫెస్టివల్ డిస్కౌంట్ల పేరుతో బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ సమాచారంతో మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ ద్వారా ఫేక్ షాపింగ్ లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బీఆర్ఎస్

## ఓటమి భయంతో ముందే కుంటిసాకులు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతో బీఆర్ఎస్ రకరకాల ప్రచారాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు.

# స్కూటీని ఢీకొన్న టిప్పర్

## ముగ్గురు దుర్మరణం



**కామారెడ్డి, అక్టోబర్ 15:** భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్, స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల కథనం ప్రకారం.. భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. దీంతో 3 సంవత్సరాల బాలుడు, మహిళ, వృద్ధుడు అక్కకక్కడే మృతి చెందగా.. ఆరు నెలల పాప పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పాపను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# దుశ్శాసనులను మించిన మంత్రులు

## మహిళలను అవమానించడం సరికాదు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

**హైదరాబాద్,అక్టోబర్15:** భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లయినా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే



అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మెన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
16 అక్టోబర్ 2025
కరీంనగర్


# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

- ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా
- ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా
- జాగృతి జనం బాట చేపట్టిన కవిత
- పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి




**హైదరాబాద్, అక్టోబర్ 15:** జాగృతి జనం బాట పేరుతో కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. 4 నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో 2 రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# బీసీ ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 15:** బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. బీసీ రిజర్వేషన్లు రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

# బీసీ జపం చేస్తూ..ప్రజలకు మోసం

- మరోమారు కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 15: 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారని రాజాసింగ్ ఆరోపించారు. బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మాటల తూటాలను వదిలారు. మంగళవారం కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

# కాకతీయలో ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

**హనుమకొండ,అక్టోబర్15:** కాకతీయ విశ్వవిద్యాలయం లోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో 'ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్' అమలులోకి తీసుకువస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం వెల్లడించారు. బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డితో కమిటీ హాల్‌లో జరిగిన ప్రిన్సిపాళ్ల సమావేశంలో దీని గురించి చర్చించిన్నట్లు ఆయన రామచంద్రం తెలిపారు



# హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం



## అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 15:** హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రోడ్లు, భవనాలు శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో 'దేశంలోనే బెస్ట్ రోడ్స్' అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.




# జూబ్లీహిల్‌లో నామినేషన్ వేసిన మాగంటి సునీత

## కెటిఆర్, తలసాని తదితరుల హాజరు

**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 11న ఉప ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. అదే నెల 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు.

# జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ పక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత

## త్వరలో అక్రిడిటేషన్ పాలసీ ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 15:** రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ




**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరపు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

## సంపాదకీయం



# అఫ్గనిస్తాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ


# వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

### కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

# మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాం

### బీహార్‌లో బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువ-య్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు. 'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరపున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు.

# అంతరిక్ష మిషన్లలో ఏఐ

### రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం

### ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడి



**బెంగళూరు,అక్టోబర్ 15:** అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిష ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచు కున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

# తమిళనాడులో బాంబు బెదిరింపులు

**చెన్నై, అక్టోబర్ 15 :** తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. చెన్నైలోని పలు విదేశీ రాయబార కార్యాలయాలతో పాటు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ వచ్చాయి. బాంబు పేలుళ్లు జరగనున్నట్లు ఆ సందేశాల సారాంశం. దీంతో పోలీసులు ఆయా కార్యాలయాల వద్ద ముమ్మరంగా సోదాలు చేపట్టారు. టి.నగర్‌లోని ఇళయరాజా స్టూడియోకు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. డీజీపీ ఆఫీసుతో పాటు ఇళయరాజాకు మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌తో స్టూడియోకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో దాన్ని నకిలీ బెదిరింపుగా తేల్చారు.



# కాందహార్‌లో పాక్ వైమానిక దాడులు

### 12మంది అఫ్గన్ పౌరుల మృతి

**ఇస్లామాబాద్,అక్టోబర్ 15:** కాందహార్ ప్రావిన్స్‌లోని పాకిస్థాన్-అఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో 12మందికి పైగా అఫ్ఘన్ పౌరులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇది తాలిబన్ - పాకిస్థాన్ దళాల మధ్య తాజాగా కాల్పులకు దారితీశాయి. దీంతో రెండు పాత మిత్రదేశాల మధ్య వైరం తీవ్రతరమైంది. దీనిపై ఇరుపక్షాలూ ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకున్నాయి. బుధవారం ఉదయం, కాందహార్‌లోని స్పిన్ బోల్డాక్ జిల్లాపై పాకిస్థాన్ దళాలు తేలికపాటి, భారీ ఆయుధాలతో దాడులు ప్రారంభించాయి. ఫలితంగా 12మందికి పైగా ఆఫ్ఘాన్ పౌరులు అమరులయ్యారు. కనీసం 100 మంది గాయపడ్డారని అఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. పాకిస్థాన్ చేసిన దాడి.. ఒక నివాస భవనాన్ని తాకడంతో ఆ ఇంట్లో చాలామంది పిల్లలు చనిపోయినట్టు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో అఫ్ఘన్ దళాలు కూడా ప్రతీకార చర్యకు దిగాయి. కాగా, పాకిస్థాన్ జరిపిన దాడిలో 15మంది పౌరులు మరణించారని ఐరాస వార్తా సంస్థ నివేదించింది. గాయపడిన వారిలో 80మందికి పైగా మహిళలు, పిల్లలు ఉన్నారని తెలిపింది. బుధవారం నాడు కాబూల్ శివార్లలో ఒక ఇంధన ట్యాంకర్ పేలింది. ఫలితంగా, భారీ అగ్నిప్రమాదం సంభవించిందని టోలోన్యూస్ నివేదించింది. వివాదం తగ్గే సూచనలు కనిపించకపోవడం, పాకిస్థాన్ మంత్రులను చర్చలకు అఫ్ఘనిస్తాన్ అనుమతించకపోవడంతో మధ్యవర్తులుగా వ్యవహరించడానికి ఖతార్, సౌదీ అరేబియాకు ఇస్లామాబాద్ ఫోన్ చేసినట్టు తెలుస్తోంది.



# వీధి వ్యాపారులపై జులుం చేస్తే ఊరుకునేదిలేదు

- ఫుట్ పాత్ పై షాపుల తొలగింపు పై , వీధి వ్యాపారులకు మద్దతుగా ఎంఐఎం నేతల ఆందోళన
- వీధి వ్యాపారులకు అన్యాయం జరగనివ్వం.. సుడా చైర్మన్ హామీతో విరమణ





**నేటి సాక్షి, కరీంనగర్:** నగరంలో ఎక్కడైనా వీధి వ్యాపారులపై ప్రభుత్వ అధికారులు ఎవరైనా జులుం చేస్తే, ఊరుకునేది లేదని ఫుట్ పాత్ వ్యాపారులకు అండగా ఎంఐఎం పార్టీ ఆందోళన పంథాను కొనసాగిస్తుందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. నగరంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదురుగా, మున్సిపల్ గెస్ట్ హౌజ్ ను ఆనుకొని, గత రెండు దశాబ్దాలుగా ఫుట్ పాత్ను నమ్ముకొని వ్యాపారాలు చేసుకుంటున్నా వీధి వ్యాపారుల దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనాదిగా ఫుట్ పాత్ ను నమ్ముకొని జీవిస్తున్న పేదల దుకాణాలను ఎలా కూల్చుతారు అంటూ, మున్సిపల్ గెస్ట్ హౌస్ ప్రహరీ గోడ నిర్మాణం ఐదు ఫీట్లు వెనక్కి వెళ్లి సెట్ బ్యాక్ తీసుకొని నిర్మించాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆపార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద పనులను అడ్డుకొని, ఆందోళన నిర్వహించారు. వీధి వ్యాపారులైన పేదల దుకాణాలను మునిసిపల్ అధికారులు తొలగించడంపై ఎంఐఎం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిల దృష్టికి, ఫోన్ ద్వారా ఎంఐఎం నేత గులాం అహ్మద్ తీసుకెళ్లారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ఎంఐఎం నేతలకు నచ్చచెప్పారు. వీధి వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయం జరగనివ్వమని వారికి అండగా ఉంటామని వివరించారు. ఈ సీజన్లో వ్యాపారం చేసుకోవాలని మున్సిపల్ గెస్ట్ హౌస్ గోడను నిర్మాణం చేశాక సైతం ఇక్కడే శాశ్వతంగా వారికి ఉపాధి పొందేందుకు దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఇచ్చిన హామీతో ఎంఐఎం నేతలు ఆందోళన విరమించారు. వీధి వ్యాపారులు నరేందర్ రెడ్డి, గులాం అహ్మద్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ ఈ అంశానికి సంబంధించి ఎన్నోసార్లు అప్పటి ప్రభుత్వ పెద్దలకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అప్పుడు సైతం ఈ వీధి వ్యాపారులకు మద్దతుగా ఆందోళన నిర్వహించిన సంగతిని గుర్తు చేశారు. వీధి వ్యాపారుల పొట్ట కొడితే ఏ ప్రభుత్వంతోనైనా తాము పోరాడేందుకు సిద్ధమన్నారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబాల దీన పరిస్థితిని తెలుసుకొని అధికారులు దుకాణాలు తొలగించకుండా ఉ ంటే బాగుండేది అన్నారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వీధి వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ట్రాఫిక్ పోలీసుల ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ ఏసిపి యాదగిరి తో, మున్సిపల్ కమిషనర్ తో, సుడా చైర్మన్ ఫోన్లో మాట్లాడారు ఫుట్ పాత్ వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. దీంతో ఫుట్పాత్ వ్యాపారులలో ఆనందం నెలకొంది. తాము ఎప్పటికీ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ల మేలు మర్చిపోమని వీధి వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నేతలు బర్కత్ అలీ, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలిబాబా, అజర్, అసదుల్లా బేగ్, సాజిద్, మజారోద్దీన్, తాజుద్దీన్, అబ్దుల్లా అసిమ్, వాజిద్ అలీఖాన్, వ్యాపారులు టిప్పు సుల్తాన్, అఫ్రోజ్ శమ్స్, జాకీర్, అల్లు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బంగారి స్వామికి సన్మానం



**నేటి సాక్షి, కరీంనగర్ :** యూరప్ లోని ప్రముఖ దేశమైన స్విట్జర్లాండ్ బెర్న్ లో..డాక్టర్ గైచిన్ ఆధ్వర్యంలో రోబోటిక్ మోకాలి కీలు మార్పిడి సర్జరీ ట్రైనింగ్ విజయవంతం గా పూర్తి చేసుకొని కరీంనగర్ కు తిరిగివచ్చిన రేనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, జయింర్ రీప్లేస్ మెంట్, స్పైన్ సర్జర్ ప్రొఫెసర్ డాక్టర్ బండారి స్వామిని, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ, సున్ని మరకజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ బుధవారం నగరంలోని రేనే ఆసుపత్రిలో మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా సన్మానించారు. ప్రపంచస్థాయి రోబోటిక్ ఆర్థోపెడిక్ సేవలు కరీంనగర్ వేదికగా ఉత్తర తెలంగాణ ప్రజలకు అందించాలనే సంకల్పంతో స్విట్జర్లాండ్ లో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్నందుకు బంగారు స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బంగారి స్వామి మంచి మనసున్న డాక్టర్ అని పేద మధ్యతరగతి ప్రజల పట్ల ఆత్మీయత దయ ప్రేమానురాగాలను చూపించే మంచి మనిషి అని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో ఇంతింతై వటుడింతై మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేనే ఆసుపత్రి సేవలను ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గడిచేలా ముందుకు తీసుకెళ్లేలా ఆ భగవంతుడు డాక్టర్ బంగారి స్వామికి మరో ధైర్యాన్ని కల్పించాలని కోరారు.



# పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లు

**నేటి సాక్షి, ఉట్నూర్:** ఇందిరమ్మ పథకంతో పేదోడి సొంతింటి కల సాకారమవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండలం ఘన్పూర్ లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. 45 ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి స్థానిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి కలలు నిజమవుతున్నాయని, జీవితంలో ఇల్లు కట్టుకోవడం ఇంటి యజమానికి ఒక కల అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అబివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**నేటి సాక్షి, మంచిర్యాల:** హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు రూ.216 కోట్ల పాయల నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్‌స్టాప్ లేక ఇక్కట్లు



## చెంజర్ల వద్ద రోడ్లపై ప్రయాణికులు అవస్థలు

### రోడ్డుపై భయం భయంగా బస్సు కోసం పడిగాపులు

#### నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం

**నేటి సాక్షి, మానకొండూర్:** మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామ సమీపంలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్-563)పై బస్సులు ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన బస్‌స్టాప్ లేక ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో బస్సులు సరైన టైమ్‌కు రాకపోవడం.. వచ్చినా ఆపకపోవడంతో నిత్యం కాలేజీ విద్యార్థులు, ఉద్యోగులు, నిత్యవసర నిమిత్తం వెళ్లే ప్రజలు, వ్యాపారులు గంటలు కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డు విస్తరణ పనుల కారణంగా పాత బస్‌స్టాప్ తొలగించగా, ఇప్పటి వరకు కొత్త బస్‌స్టాప్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు రోడ్డు పైన బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోంది. రోడ్డుపైన ప్రమాదాలకు అడ్డాగా మారే అవకాశం ఉందంటూ భయాందోళనకు గురవుతున్నారు. వర్షం, ఎండా తేడా లేకుండా రోడ్డు మీదే నిలబడి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు రోడ్డు దాటేటప్పుడు ప్రమాద భయంతో జీవనం గడుపుతున్నారు. చెంజర్లతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కరీంనగర్, వరంగల్ వెళ్లాలంటే ఇక్కడి నుంచే బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఉన్నందున అధిక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది కనుక వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు విన్నవిస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తికాకపోవడంతో భద్రతా సూచనలు, రెయిలింగ్,ఫెన్సింగ్, బస్‌స్టాప్‌లు వంటి మౌలిక సదుపాయాలు లేకుండా రోడ్డు కాంట్రాక్టర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని చెంజర్ల వద్ద శాశ్వత బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని, ప్రయాణికుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.





## సహకార బ్యాంక్ సీఈవోకు సన్మానం

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహకార బ్యాంక్ నూతన సీఈవోగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా ఆసిఫాబాద్ కి వచ్చిన సూర్య ప్రకాష్ ని బుధవారం ఆసిఫాబాద్, వాంకిడి సింగిల్ విండో చైర్మన్ లు అలీ బీన్ అహమద్, పెంటు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సహకార బ్యాంక్ అభివృధి కి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిఈఓ రమణ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు

## బీసీ బంద్‌ను జయప్రదం చేయండి



**నేటి సాక్షి, హత్నూర :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపో వడంతో పాటు హైకోర్టు కూడా స్థాని క సంస్థల రిజర్వేషన్లపై స్టే విధించ డాన్ని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల నియోజకవర్గాల జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు జయప్రదం చేసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు భట్టు మారుతి రాజులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరిత వైఖరి అవలంబిస్తుందని తెలంగాణ శాసనసభలో ఆరు నెలల క్రితమే స్థానిక సంస్థలు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని బిసి జాతి గ్రహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డ్ అండ్ సర్చ్



**నేటి సాక్షి, ఆదిలాబాద్ :** నేరాల నియంత్రణ కోసమే కార్డ్ అండ్ సర్చ్ నిర్వహించినట్లు డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రణదీవెనగర్‌లో వంద మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 32 ఆటోలు, 2 ట్రాక్టర్లతో పాటు 16 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కోసం తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు, యువత వాహనాల్లో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరగవద్దని, ఈవ్‌టీజింగ్, మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, కర్ర స్వామి, ఎస్సైలు వి విష్ణువర్ధన్, డి రాధిక, మహేందర్, రాకేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**నేటి సాక్షి, జైనూర్:** రైతులు పశువుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని మండల పశు వైద్యధికారి మురళీకృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ ఆర్ సికందర్ లు అన్నారు. జైనూర్ మండల కేంద్రంలో బుధవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు అందించారు. పశువులకు వ్యాధులు సోకకుండా రైతులు టీకాలు వేయించాలని సూచించారు. గ్రామానికి చెందిన 822 పశువులకు టీకాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ప్రకాష్, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి



- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- 200 యూనిట్ల పాడి గేదెలు ఇప్పటికే పంపిణీ చేశాము
- ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించేందుకు చర్యలు
- మల్కపేట రిజర్వాయర్ తో సాగు నీరు విడుదల చేశాము
- కోనరావుపేట మండలం పల్లిమక్తలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ
- హాజరైన కలెక్టర్ ఎం హరిత

**నేటి సాక్షి, కోనరావుపేట:** రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం పల్లిమక్తలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ ఎం. హరిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతులు వ్యవసాయంతోపాటుగా పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు. పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మధ్య మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు పాడి పరిశ్రమ కింద ఉపాధి కల్పించేందుకు ఇటీవల ఆ శాఖ మంత్రిని కలిశామని వివరించారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విప్ తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విప్ తెలిపారు. సాగుకు అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడమని గుర్తు చేశారు. ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని పేర్కొన్నారు. కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు. మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు. రుద్రంగి కలికోట సూరమ్మ చెరువుకు రూ. 75 కోట్లు మంజూరు చేయగా, పనులు వేగంగా ముందుకు వెళ్తున్నాయని విప్ వెల్లడించారు. నాగారానికి రోడ్డు వేయించామని, పల్లిమక్తలో రూ. 1 కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.

### పథకాలను వినియోగించుకోవాలి

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ ఎం హరిత పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయంతో పాటుగా రైతులు అనుబంధంగా పశువులను పెంచుకోవడంతో ఆర్థికంగా మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వపరంగా అర్హులైన రైతులకు పశువులు, కోళ్లు ఇతర జీవాలను ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రభుత్వం టీకాలు పంపిణీ చేస్తుందని వెల్లడించారు. పశువుల పెంపకందారులు తమ గ్రామాల్లో పశువైద్యాధికారులు నిర్వహించే శిబిరాలకు జీవాలను తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు. పశువులు ఉండే పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దీంతో అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు పశువుల పెంపకం దారులు ఏటా అందజేసే టీకాలను జీవాలకు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య , తహసీల్దార్ ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు అమూల్యం



- వారి త్యాగాలు అనిర్వచనీయం
- పోలీస్‌అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం
- 31 వరకు కమిషనరేట్‌లో వివిధ కార్యక్రమాలు
- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం



**నేటి సాక్షి, కరీంనగర్:** పోలీసుల సేవలు అమూల్యమని కరీంనగర్‌సీపీ గౌష్‌ఆలం పేర్కొన్నారు. తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 20 నుంచి 31 వరకు 'పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో పనిచేసిన కొంతమంది పోలీస్ అధికారులు, సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేశారని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొని ప్రజలు కూడా శాంతియుతంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా, ఈ పన్నెండు రోజుల పాటు కరీంనగర్ కమీషనరేటులోని పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ సంస్మరణ వారోత్సవాలలో పాల్గొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరులకు నివాళులర్పించాలని సీపీ కోరారు.

### పోలీసు సంస్మరణ వారోత్సవ కార్యక్రమాలు

**అక్టోబర్ 20 -** బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల పోస్టర్ల ప్రదర్శన.

**అక్టోబర్ 21 -** అమరవీరుల దినోత్సవ కవాతు, వారి కుటుంబాలను సత్కరించడం మరియు బహుమతుల ప్రదానం.

**అక్టోబర్ 22 -** పోలీసు ప్రధాన కార్యాలయంలో రెండు విభాగాలలో ASTRA సమావేశంలో ఆఫ్‌లైన్‌లో పోలీసు అధికారులకు వ్యాస రచన పోటీ మరియు విద్యార్థులు మరియు ప్రజలకు వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు మరియు ఫోటోగ్రఫీ పోటీ కోసం ఆన్‌లైన్ లింక్‌ను ప్రారంభించడం.

**అక్టోబర్ 23 -** పోలీసు ప్రధాన కార్యాలయంలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల ప్రదర్శన, షీ టీమ్ అవగాహన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన.

**అక్టోబర్ 24 -** మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ

**అక్టోబర్ 25 -** ప్రజలను కలుపుకుని పోలీసులు నిర్వహించిన సైకిల్ ర్యాలీ.

**అక్టోబర్ 26 -** పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను కలవడం మరియు వారి సంక్షేమం గురించి తెలుసుకోవడం.. పోలీసు అమరవీరుల విగ్రహాలకు నివాళులు అర్పించడం.

**అక్టోబర్ 27 -** హుజురాబాద్ డివిజన్ పోలీసులచే విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల ప్రదర్శన, షీ టీమ్ అవగాహన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన మరియు విద్యార్థుల కోసం పోలీస్ స్టేషన్లను సందర్శించడం - కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం.

**అక్టోబర్ 28 -** పోలీసు అమరవీరుల త్యాగాలు మరియు ప్రస్తుత పరిస్థితిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు మరియు వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు మరియు ఫోటోగ్రఫీ పోటీల కోసం విద్యార్థులు మరియు ప్రజలకు ఆన్‌లైన్ లింక్ ద్వారా వ్యాస రచన ముగింపు.

**అక్టోబర్ 29 -** పోలీసు హెడ్ ఆఫీసులో రక్తదాన శిబిరం.

**అక్టోబర్ 30 -** ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన మొదటి ముగ్గురు విజేతలకు (వ్యాస పోటీ, షార్ట్ ఫిల్మ్, పోలీసులకు సంబంధించిన ఫొటోలు) బహుమతి పంపిణీ కార్యక్రమం.

**అక్టోబర్ 31 -** అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల ప్రదర్శన.





## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**నేటి సాక్షి, హైదరాబాద్:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కలాం జీవితం ప్రతి భారతీయ యువతకు ప్రేరణగా నిలుస్తుందని, ఆయన సాదాసీదా వ్యక్తిత్వం, నిబద్ధత, కృషి, దేశభక్తి అన్నీ కలిపి మనందరికీ మార్గదర్శకమన్నారు. ఆయన కలలుగన్న విద్యావంతమైన, బలమైన భారత్ నిర్మాణం వైపే మనమందరం కృషి చేయాలని పేర్కొన్నారు. శోభన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కలాం మన దేశాన్ని అణ్వాయుధ రంగంలో స్వావలంబిగా తీర్చిదిద్దిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్, డివిజన్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 16 అక్టోబర్ 2025 కరీంనగర్


# ఆఫ్ఘన్ చేతిలో బంగ్లా చిత్తు



ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌పై జరిగిన 3 వన్డేల సిరీస్‌లో సంచలన ప్రదర్శన చేసింది. అబుదాబిలో అక్టోబర్ 14న జరిగిన చివరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచి, సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇది ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా 5వ వన్డే సిరీస్ విజయం కావడం విశేషం. చివరి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఏకంగా 200 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అబుదాబిలో ఈ రికార్డు తేడాతో ఓడిపోవడం బంగ్లాదేశ్‌కు ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా ఐదో వన్డే సిరీస్ విజయాన్ని అందించడంలో ఇబ్రహీం జద్రాన్ కీలక పాత్ర పోషించాడు. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జద్రాన్ మొత్తం 213 పరుగులు సాధించాడు. ఈ పరుగులు 71 సగటుతో 14 ఫోర్లు, 3 సిక్సుల సహాయంతో చేశాడు. అయితే, ఈ సిరీస్‌లో జద్రాన్ రెండుసార్లు సెంచరీని కేవలం 5 పరుగుల తేడాతో కోల్పోయాడు. సిరీస్‌లో రెండో, మూడో వన్డేల్లో అతడు 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడటం విశేషం. చివరి వన్డేలో, ఇబ్రహీం జద్రాన్ (95 పరుగులు), మహ్మద్ నబీ (62 పరుగులు) అద్భుతంగా ఆడటంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. 294 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు కేవలం 27.1 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 200 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలిచి, సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ పతనాన్ని శాసించిన బౌలర్‌లలో ప్రధానంగా బిలాల్ షామీ ముందున్నాడు. బిలాల్ షామీ 7.1 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌పై వన్డేల్లో 5 వికెట్లు తీసిన మూడో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్‌గా అతడు నిలిచాడు. అతడితో పాటు, స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కూడా 6 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసి బంగ్లాదేశ్ పతనాన్ని వేగవంతం చేశాడు. ఆఫ్ఘన్ బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే 10 పరుగులు దాటగలిగాడు. ఓపెనర్ సైఫ్ హసన్ ఒక్కడే అత్యధికంగా 43 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు కనీసం డబుల్ డిజిట్ కూడా చేరుకోలేకపోయారు. రన్స్ తేడాతో ఆఫ్ఘనిస్తాన్ సాధించిన రెండో అతిపెద్ద వన్డే విజయం ఇదే. గతంలో 2024 డిసెంబర్‌లో జింబాబ్వేపై 234 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో ఆఫ్ఘనిస్తాన్ వరుసగా 5వ వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ఐదు సిరీస్‌లలో బంగ్లాదేశ్‌పై గెలిచిన సిరీస్‌లు రెండు ఉన్నాయి. మిగిలిన సిరీస్‌లు ఐర్లాండ్, సౌతాఫ్రికా, జింబాబ్వేపై సాధించింది.

# టీమ్ ఇండియాకు కలిసొస్తుందా?



మహిళల ప్రపంచకప్ 2025లో శ్రీలంక– న్యూజిలాండ్ మధ్య మంగళవారం జరిగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం కురవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేయలేకపోయింది. దీంతో మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటన చేశారు. ఇక ఇరు జట్లు తలా ఒక పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. అయితే లంక ఇన్నింగ్స్ అనంతరం న్యూజిలాండ్ ఛేజింగ్ ప్రారంభించేలోపే స్టేడియంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. ఇక ఈ మ్యాచ్ రద్దవడంతో శ్రీలంక 2 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఇప్పటిదాకా శ్రీలంక గెలుపు నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో రెండు ఓడగా, ఇంకా రెండు మ్యాచ్?లు రద్దు అయ్యాయి. మరోవైపు న్యూజిలాండ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం ఈ రెండు జట్లకు భారీ దెబ్బకొట్టినట్లైంది.అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్– కివీస్? మధ్య సెమీస్ రేసు రసవత్తరంగా ఉంది. తాజాగా మ్యాచ్ క్యాన్సిల్ అవ్వడంతో శ్రీలంకకు సెమీఫైనల్ అవకాశాలు కష్టమయ్యాయి. మరోవైపు కివీస్? కూడా సెమీస్ ఛాన్స్?లు సంక్లిష్టం చేసుకుంది. ఇది భారత్?కు ఒక రకంగా మంచి అవకాశం. టీమ్‌ఇండియా తమ తదుపరి మ్యాచ్?ల్లో అన్నింట్లో నెగ్గితే 10 పాయింట్లు వస్తాయి. ఒకవేళ కివీస్ ఇకపై ఆడే 3 మ్యాచ్?ల్లో విజయం సాధిస్తే 9 పాయింట్లే అవుతాయి. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ ఏటంటే? భారత్–కివీస్ మధ్య కూడా ఒక మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన వాళ్లకు సెమీ ఫైనల్?కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.ఈ మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకొని నిలక్షి డి సిల్వా (55 పరుగులు నాటౌట్, 28 బంతుల్లో) మెరుపులు మెరిపించింది. కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులు మార్క్ అందుకుంది. ఈ క్రమంలో వరల్డ్?కప్ టోర్నమెంట్‌లో వేగవంతమైన అర్ధశతకం సాధించింది. ఇందులో 7 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కెప్టెన్ చమరి అటపట్టు (53 పరుగులు) అర్ధశతకం సాధించింది. దీంతో 6 వికెట్లకు లంక 258 పరుగులు చేసింది.

కెప్టెన్ అటపట్టు, యువ బ్యాటర్ విశ్మీ గుణరత్నె (42)తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. హసిని పెరెరా కూడా 44 పరుగులతో జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అటాపట్టు అద్భుతమైన కవర్ డ్రైవ్‌తో ప్రారంభించి తన ధోరణి స్పష్టంచేసింది. తొలి విజయానికై ఎదురుచూస్తున్న శ్రీలంక టాప్‌ఆర్డర్‌లో వ్యూహాత్మక మార్పు చేసింది. 20 ఏళ్ల గుణరత్నెను కెప్టెన్‌తో కలిసి ఓపెనింగ్‌కు పంపింది, ఆ నిర్ణయం విజయవంతమైంది.



# గుండెపోటుతో పిచ్‌పై కుప్పకూలిన ఆటగాడు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు.బిలారి చక్కెర మిల్లు మైదానంలో యూపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ టోర్నీని నిర్వహించారు. ఈ టోర్నీలో మొరాదాబాద్, సంభాల్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొరాదాబాద్ తరపున అహ్మర్ ఖాన్ ఆడాడు. మొరాదాబాద్ మొదట బ్యాటింగ్ చేసి ఒక లక్ష్యం నిర్ణయించగా.. తర్వాత సంభాల్ జట్టు ఆ లక్ష్యాన్ని ఛేదించడానికి బాటింగ్ చేసింది. చివరి ఓవర్‌లో నాలుగు బంతుల్లో 14 పరుగులు చేస్తే సంభాల్ విజేతగా నిలుస్తుంది. అయితే లాస్ట్ ఓవర్‌ను ఎడమచేతి వాటం పేసర్ అహ్మర్ ఖాన్ వేశాడు. చివరి ఓవర్‌ను అతడు కట్టుదిట్టంగా వేయడంతో 11 పరుగుల తేడాతో మొరాదాబాద్ జట్టు విజేతగా నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో అహ్మర్ ఖాన్ లాస్ట్ బాల్ వేసిన తరువాత పిచ్‌పై కూర్చుకున్నాడు. అయితే శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ.. వెంటనే కుప్పకూలాడు. తోటి ప్లేయర్స్, అలాగే గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్న వైద్యుడు.. అహ్మర్ ఖాన్‌కి సీపీఆర్ అందించారు. అతడిలో కొంచెం కదలిక రావడంతో.. వెంటనే అంబులెన్స్‌లో దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. దీంతో అప్పటి వరకూ ఎంతో సంతోషంగా ఉన్న ప్లేయర్స్.. ఈ ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# నా కొడుక్కి కోహ్లీ అంటే పిచ్చి

## బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే తన కొడుకు తైమూర్‌కు పిచ్చి అని బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ తెలిపింది. ఎప్పుడూ కోహ్లీ గురించే అడుగుతాడని, అతని ఫోన్ నంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది. సినిమా స్టార్లు, యాక్టింగ్‌పై తైమూర్ ఏ మాత్రం ఆసక్తి చూపడని, కానీ కోహ్లీ, రోహిత్, లియోనల్ మెస్సీల గురించి మాత్రం తరుచూ అడుగుతుంటాడని కరీనా కపూర్ పేర్కొంది.తాజాగా తన ఆడపడుచు (భర్త సైఫ్ అలీ ఖాన్ సోదరి) సోహా అలీ ఖాన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌కు హాజరైన కరీనా కపూర్.. తైమూర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తైమూర్‌కు నటనపై ఏ మాత్రం ఆసక్తి లేదని స్పష్టం చేసింది.యాక్టింగ్ క్లాస్‌లో జాయిన్ అవుతావా? అంటే తైమూర్ నో చెప్పేవాడు. ఒకసారి ప్రయత్నించి చూడంటే.. లేదమ్మా.. నేను యాక్టింగ్‌ను ఆస్వాదించలేనని చెప్పేవాడు. అందుకే మేం కూడా వాడిని బలవంతం చేయడం లేదు.తైమూర్.. ఎప్పుడూ నటులు, సినిమా స్టార్లు, మ్యూజిక్ గురించి ఏమీ అడగలేదు. కానీ ప్రతీసారి విరాట్ కోహ్లీ గురించి అడుగుతూ ఉంటాడు. నేను విరాట్ కోహ్లీకి మెసేజ్ చేయవచ్చా..? అతను రిప్లై ఇస్తాడా? నీ దగ్గర కోహ్లీ నెంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడు.కోహ్లీతో పాటు రోహిత్ శర్మ నీకు ఫ్రెండ్సేనా? వాళ్ల బ్యాట్‌ను నాకు గిఫ్ట్‌గా ఇవ్వమని మెసేజ్ చేస్తావా? లియోనల్ మెస్సీ ఫోన్ నెంబర్ నీ దగ్గర ఉందా? అని అడుగుతుండేవాడు. వాళ్ల నెంబర్లు నా దగ్గర లేవని చెప్పేవాడిని. వానికి సినిమాలు, సినిమా యాక్టర్ల గురించి ఏ మాత్రం తెలియదు. ఎప్పుడూ స్పోర్ట్స్ స్టార్స్ గురించే అడుగుతుంటాడు.' అని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది.ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ కాగా.. జీన్స్ ఎక్కడి పోతాయని, తాతా మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ వారసత్వాన్ని తైమూర్ కొనసాగిస్తాడేమోనని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ తండ్రి మన్సూర్ అలీ ఖాన్ టీమిండియా మాజీ కెప్టెన్ అన్న సంగతి తెలిసిందే. టైగర్ పటౌడీ అని అతన్ని ముద్దుగా పిలుచుకునేవారు. భారత్ తరపున 46 టెస్టులు ఆడిన మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 6 సెంచరీలు, 16 హాఫ్ సెంచరీలతో 2793 పరుగులు చేశాడు. ఆయన తర్వాత వారుసులెవ్వరూ క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోలేదు. తైమూర్ .. తాతా వారసత్వాన్ని కొనసాగిస్తాడేమో చూడాలి. కరీనా కపూర్‌ను సైఫ్ అలీ ఖాన్ 2012లో రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి 2016లో తైమూర్ జన్మించగా.. 2021లో జహంగీర్ పుట్టాడు. సైఫ్ అలీ ఖాన్ మొదటి భార్య అమృత సింగ్‌కు ఇబ్రహీం అలీ ఖాన్, సారా అలీ ఖాన్ ఉన్నారు. ఈ ఇద్దరూ సినిమాలనే కెరీర్‌గా ఎంచుకున్నారు.

# విరాట్ స్టైల్‌కు అభిమానులు ఫిదా



భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ప్రారంభానికి వారం రోజుల కంటే తక్కువ సమయం ఉంది. అంతకుముందు, విరాట్ కోహ్లీ భారతదేశానికి తిరిగి వచ్చాడు, ఇక్కడి నుంచి అతను ఇతర భారత ఆటగాళ్లతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్తాడు. కింగ్ కోహ్లీని మంగళవారం నాడు న్యూఢిల్లీ విమానాశ్రయంలో చూశారు, అక్కడ అతనిని ఘనంగా స్వాగతించారు. విమానాశ్రయంలో విరాట్ నల్లటి చొక్కా, తెలుపు ప్యాంటులో కనిపించాడు, అతని ఈ లుక్ ఫోటో బాగా వైరల్ అవుతోంది. విరాట్ కోహ్లీ న్యూఢిల్లీ విమానాశ్రయంలో కనిపించగానే అభిమానులు ఎగబడ్డారు. అందుకే అతని నల్ల చొక్కా, తెలుపు ప్యాంటు ఫోటోను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. IPL 2025 ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ తన పిల్లలు, భార్యతో కలిసి లండన్ వెళ్లారు. ఇప్పుడు ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లేందుకు టీంతో కలిసేందుకు లండన్ నుంచి వచ్చారు. అతను గత సంవత్సరం T20 ఫార్మాట్ నుంచి,టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. నివేదిక ప్రకారం, భారత జట్టు 2 వేర్వేరు ఫార్మాట్‌లలో ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. కొంతమంది ఆటగాళ్ళు ఉదయం, మిగిలిన ఆటగాళ్ళు సాయంత్రం టిక్కెట్లు దొరికాయి. వారు వేర్వేరు టైంలలో ఆస్ట్రేలియా విమానాన్ని పట్టుకుంటారని చెప్పారు. టీమ్ ఇండియా ఇక్కడి నుంచి నేరుగా పెర్త్ వెళ్తుంది, అక్కడ అక్టోబర్ 19న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది.రిటైర్మెంట్ ఊహాగానాల మధ్య, విరాట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత మొదటిసారిగా వన్డే మ్యాచ్ ఆడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టును ప్రకటించినప్పుడు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడటంపై ఎటువంటి స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.ఈ వన్డే సిరీస్‌కు శుభ్‌మన్‌గిల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. చాలా కాలం తర్వాత రోహిత్ శర్మ ఈ వన్డే సిరీస్‌లో బ్యాట్స్‌మెన్‌గా కనిపిస్తాడు. గిల్ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఇటువంటి పరిస్థితిలో 2027 ప్రపంచ కప్ కోసం విరాట్– రోహిత్ పట్ల చీఫ్ సెలెక్టర్ల వైఖరి ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల కెరీర్‌కు మంచి సంకేతం కాదని విశ్లేషకులు అంటున్నారు.

# ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదు

## టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే



టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే సెలక్షన్ కమిటీలో నియామకాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డొమెస్టిక్ క్రికెట్ సెలక్టర్ల ఎంపికలో పాత పద్ధతులతో కాకుండా, సమూల మార్పులు చేసి కొత్త విధానాలు అనుసరించాల్సి ఉందని అన్నాడు. అలాగే యువ ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదని చెప్పాడు. రీసెంట్?గా తన యూట్యూబ్ ఛానెల్?లో ఛతేశ్వర్ పుజారాతో రహానే చిట్?చాట్ నిర్వహించాడు. ఈ క్రమంలోనే రహానే ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం సెలక్షన్ కమిటీలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలంటే సదరు వ్యక్తి కనీసం 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండి, క్రికెట్ నుంచి రిటైరై ఐదు సంవత్సరాలు దాటాలి. ఇదీ ప్రస్తుత నిబంధన. అలా అయితేనే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ లెక్కన ఛతేశ్వర్ పుజారా రీసెంట్?గానే అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు. అతడు సెలక్షన్ కమిటీలో దరఖాస్తూ చేసుకోవాలంటే 2030 దాకా ఆగాల్సిందే! అయితే ఇలా కాకుండా రీసెంట్?గా రిటైరైన క్రికెటర్లే సెలక్షన్ కమిటీలో ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు. నేను ముఖ్యంగా దేశవాళీ క్రికెట్‌లో సెలక్షన్ కమిటీ నియామకం గురించి మాట్లాడాలనుకుంటున్నాను. సెలక్షన్ కమిటీ నియామకంలో మార్పులు జరగాలి. కెరీర్?లో అత్యుత్తమ స్థాయిలో క్రికెట్ ఆడి ఇటీవల రిటైర్ అయినా వాళ్లను సెలక్టర్లుగా నియమించాలి. అంతేకాని ఎప్పుడో 7– 8ఏళ్ల కిందట రిటైర్ అయిన వాళ్లను సెలక్టర్లుగా ఎంపిక చేస్తే ఎలా. అలా ఎంపిక చేయొద్దు. ఎందుకంటే క్రికెట్‌లో ఎప్పటికప్పుడు చాలా మార్పులు వస్తున్నాయి' 'అందుకు అనుగుణంగా సెలక్టర్ల మైండ్ సెట్ మారాల్సిన అవసరం ఉంది. 20– 30ఏళ్ల కిందట క్రికెట్ ఎలా ఆడారు? అన్న విధానాలతో నిర్ణయాలు తీసుకునేవారు వద్దు. టీ20, ఐపీఎల్ వంటి ఫార్మాట్లతో కొత్త తరం ఆడుతున్న మోడ్రన్ స్టైల్? క్రికెట్?ను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సెలక్షన్ కమిటీలో దాదాపు అన్ని రాష్ట్రాల వాళ్లు ఉండేలా చూడాలి. అప్పుడే ఆటగాళ్లు స్వేచ్ఛగా, ధైర్యంగా క్రికెట్ ఆడగలరు' అని రహానే అన్నాడు. దీనికి పుజారా కూడా రహానే అభిప్రాయంతో ఏకీభవించాడు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...

8 కరీంనగర్ గురువారం 16 అక్టోబర్ 2025


# శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు





ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.



# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ





శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయ-ంబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా - శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.

# తల్లైనా తరగని అందం..

## గ్లామర్ ఫోజులతో కవ్విస్తోన్న హీరోయిన్..

ఒకప్పుడు అందం, అభినయంతో వెండితెరపై మాయ చేసింది ఈ ముద్దుగుమ్మ. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కెరీర్ మంచి పీక్స్ లో ఉండగానే స్నేహితుడిని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ఈ బ్యూటీకి పాప, బాబు జన్మించారు. చాలా కాలం తర్వాత గ్లామర్ ఫోజులతో కట్టిపడేస్తుంది. ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అందం, అభినయంతో కట్టిపడేసింది. ఇప్పటికీ అడియన్స్ హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ వయ్యారి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరంటే.. టాలీవుడ్ బాపుబొమ్మ ప్రణీత సుభాష్. తెలుగులో అత్తారింటికి దారేది, రభస, బావ వంటి చిత్రాల్లో నటించింది. పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, దర్శన్, కార్తి వంటి స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. అప్పట్లో ఆమెకు మంచి అభిమానులు ఉన్నారు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ఆమెకు పాప, బాబు ఉన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉన్న ప్రణీత.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన గ్లామరస్ ఫోటోస్ తెగ ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత మోడ్రన్, గ్లామర్ ఫోజులతో కవ్విస్తుంది ఈ వయ్యారి. దీంతో ఈ బ్యూటీ త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనుందంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం ప్రణీత సుభాష్ షేర్ చేసిన అందమైన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజన్స్, అందం ప్రేక్షకులను ఫిదా చేశాయి. మరోవైపు తన కూతురు, కొడుకుతో కలిసి ప్రణీత పలు ఫోటోషూట్స్ చేసిన సంగతి తెలిసిందే.





# మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) క్యాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.

# టీవీ షోలో అవికాపై విమర్శలు

### ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి




చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.




# శివలో చైను లాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.





Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# కొత్తగా ఎంపికైన డిఎస్పి లను అభినందించిన జిల్లా ఎస్పీ

- **కొత్తగా ఎంపికైన డిఎస్పి లను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** (అక్టోబర్ 15):జగిత్యాల జిల్లా కు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ -1 ఫలితాల్లో డిఎస్పి Deputy Superintendent of Police హోదాకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభ లు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు వారిని శాలువాతో సన్మానించి అభినందించారు.

**పోలీస్ సేవ ఒక మహోత్తరమైన బాధ్యత**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ం "పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని" పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిష్పక్షపాతంగా ఉంటూ క్రమశిక్షణ తో , సేవాభావం తో ప్రజల కు సేవ చేస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ గారు ,SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ , మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శరీరం-మనసు సమతుల్యతే నిజమైన ఆరోగ్యం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 15:** ది అపోలో యూనివర్శిటీ యోగా అండ్ మెడిటేషన్ క్లబ్ ఆధ్వర్యంలో "వరల్డ్ మెంటల్ హెల్త్ డే" సందర్భంగా బుధవారం "ఆబ్జర్వెన్స్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ సేతురామ సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, మానసిక ప్రశాంతత, మంచి అలవాట్లు, సమతుల ఆలోచనలు మన ఆరోగ్యానికి మూలస్తంభాలు అని చెప్పారు. రిసోర్స్ పర్సన్, హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ఫెసిలిటేటర్, సీటామ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ హంసవేణి యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను మరియు శరీరం%-%మనసు సమతుల్యతను ఎలా సాధించవచ్చో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో యోగా, ధ్యానం వంటి సాధనాలు మానసిక ఆరోగ్యానికి అత్యంత అవసరమని, ప్రతిరోజూ కొన్ని నిమిషాల ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుండి బయటపడవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో యోగా అండ్ మెడిటేషన్ క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్, అసిస్టెంట్ డీన్ డాక్టర్ కవిత ఎస్, డైరెక్టరేట్ ఆఫ్ ప్రెస్ అండ్ పబ్లికేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కీర్తనా థాంకచన్, విద్యార్థులు, అధ్యాపకులు, యోగా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మల్యాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- **మల్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**
- **విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి**




**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) : (అక్టోబర్ 15):** మల్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ నరేష్, మరియు సిబ్బంది ఉన్నారు.

# పెన్షనర్ల బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం!




- **రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** (అక్టోబర్ 15):2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తాం అని రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు వంద మందిరిటైర్డ్ ఉద్యోగులు హాజరైనారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గద్ద జగదీశ్వర చారి మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్ మరియు గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవి నపెడుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి గారలు మాట్లాడుతూ పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16 మంది పెన్షనర్లు చనిపోయారని చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని పరిస్థితిలో దీనావస్థలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్గనైసింగ్ సెక్రటరీ మామిడాల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేద్దామని అన్నారు. కోశాధికారి కనపర్తి దివాకర్ మాట్లాడుతూ బకాయిలు రాక పెళ్లిళ్లు చేయలేక ఇల్లు కట్టుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో గారికి వె-ంమోరండం సమర్పించడమైనది ఈ కార్యక్రమంలో ఐల్నేని నరేందర్ రావు, వెంకటరమణ, నసీం అహ్మద్ కటకం ప్రభు, కరుణశ్రీ, రాందాస్, వేణుగోపాల్, విమల, చంద్రమౌళి, చంద్రశేఖర్, దుబ్బయ్య, మదన్ మోహన్ రావు, బాజోజి శ్రీనివాస్, పిన్నంశెట్టి శ్రీనివాస్,మోర గోవర్ధన్, అందే శ్రీనివాస్ బాదం పురుషోత్తం, సత్యనారాయణ రావు, శంకరయ్య, పోచయ్య, ఉదయ్ భాస్కర్, ప్రతాప్, శ్రీపాద వెంకటరమణ, చింతల రవీందర్ రెడ్డి, వై రవీందర్, దొడ్డ సత్యనారాయ, మురళి కృష్ణ, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై తోపుడు బండ్లను పెట్టొద్దు

**చేవెళ్ల ట్రాఫిక్ ఏఎస్ఐ ఎస్ చందర్**




**నేటి సాక్షి సాక్షి శంకర్‌పల్లి: అక్టోబర్ 15:** రోడ్లపై తోపుడు బండ్లను పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని చేవెళ్ల ట్రాఫిక్ ఏఎస్ఐ ఎస్ చందర్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ రోడ్డులో ఫుట్ పాతులపై పెట్టే పండ్ల, కూరగాయల, పూల దుకాణాలకు ట్రాఫిక్ పోలీసులు ఫైన్ లు వేసి, రోడ్లపై పెట్టరాదని సూచించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. చిన్నపాటి వ్యాపారస్తులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఏ ఎస్ ఐ కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీశైలం, శ్రీనివాస్ ఉన్నారు.

# అనుమతులు లేకుండా విక్రయించే వారిపై కఠినచర్యలు

**ఎస్ ఐ భక్తవత్సలం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని బాణాసంచా విక్రయ కేంద్రాల్లో అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా విక్రయాలు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ భక్తవత్సలం అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పాత్రికేయులతో మాట్లాడుతూ తప్పనిసరిగా లైసెన్స్ దారులు బాణసంచా విక్రయించాలని అన్నారు తల్లిదండ్రుల పర్యవేక్షణలోని తమ పిల్లలు టపాకాయలు పేల్చాలని ఆయన సూచించారు ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు ఖచ్చితంగా అగ్నిమాపక సిబ్బందిని కలిసి ఖచ్చితంగా సిలెండర్ లను ఏర్పాటు చేసుకోవాలి దుకాణం దారులు దుకాణానికి నాలుగు వైపులా దారులను ఏర్పరచుకోవాలి సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు

# ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 15):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి గ్రామంలో ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రామడుగు గంగారెడ్డి, అధ్యక్షుడిగా మానుపాటి సాయిలు, ఉపాధ్యక్షుడిగా ఐలవేని శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బల్ల శ్రీనివాస్, కోశాధికారిగా అనపురం వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా ఎత్తరి రమేష్, బుగ్గ శంకర్, అనపురం సందీప్, సామంతుల స్వామి, ఉత్తెం కుమార్, ముఖ్య సలహాదారుగా జంగిలి కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కన్నతల్లి, తమ్ముళ్లపై దాడి చేసిన కేసులో 3సంవత్సరాల జైలు శిక్ష

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల :**కన్నతల్లి, తమ్ముల పై దాడి చేసిన కేసులో నిందితుడు ఎర్ర అక్షయ్ కుమార్ కు 3 సంవత్సరాల జైలు శిక్ష విదిస్తూ శ్రీమతి ఏగి జానకి Judicial First Class Magistrate Dharmapuri గారు ఈ రోజు తీర్పు వెలువరించారు వివరాల్లోకి వెళ్తే ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిది లోని దొంతపూర్ గ్రామానికి చెందిన ఎర్ర కళావతి తన భర్త మరణించిన తర్వాత తన పెద్ద కొడుకు అయిన అక్షయ్ కుమార్ డబ్బులు అడుగుతూ తరచుగా గొడవలు పెట్టడం, అలాగే తల్లి మరియు తమ్ముళ్లపై దాడికి పాల్పడటం జరుగుతూ ఉండేది. అతను పెట్టే బాధలు భరించలేక కళావతి తన తల్లి గారి ఇంటికి వెళ్లడం జరిగింది. తేదీ 04/10/2020 రాత్రి సుమారు 9 గంటల సమయంలో అక్షయ్ తన స్నేహితులను తీసుకువచ్చి కన్నతల్లిని మరియు అతని తమ్ముళ్ళైన సంజయ్, ఉదయ్ కుమార్ లను ఇష్టం వచ్చినట్లు తిడుతూ, కొట్టుతుండగా కళావతి యొక్క అయన దాసరి కిషన్ అడ్డుగా వెళ్లగా అతని పై కూడా దాడి చేయడం జరిగింది. తన కుమారుడు అక్షయ్ వల్ల తనకు తన పిల్లలకి ప్రాణభయం ఉందని బాధితురాలైన కళావతి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టు హాజరుపరచగా నిందితుడు అయిన ఎర్ర అక్షయ్ కుమార్ 21yrs కు 3 సంవత్సరాల జైలు శిక్ష విదిస్తూ శ్రీమతి ఏగి జానకి Judicial First Class Magistrate Dharmapuri గారు ఈ రోజు తీర్పు వెలువరించారు. పై కేస్ లో నిందితుకి శిక్ష పడటంలో కృషి చేసిన addl పీ.పీ రాజేష్, ఇన్వెస్టిగేషన్ ఎస్.ఐ లు శ్రీకాంత్ ,కిరణ్ కుమార్ మరియు CMS ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ మహేష్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

10 గురువారం 16 అక్టోబర్ 2025


# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయండి

- వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రుల ఆదేశాలు
- రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా 8342 కొనుగోలు కేంద్రాలు సిద్ధం
- గన్నీలు, తూకం, తేమ పరికరాలు తప్పనిసరిగా ఉంచాలి



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా ప్రారంభించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.రైతులకు ఇబ్బందులు రాకుండా, కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సిద్ధంగా ఉండేలా జిల్లా కలెక్టర్లు సమన్వయం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంగా తెలిపారు.




## రైతుల సౌకర్యమే ప్రాధాన్యం

హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.వరి కొనుగోలు కేంద్రాల్లో గన్నీలు, తూకం యంత్రాలు, శుద్ధి పరికరాలు, టార్ఫాలిన్ వంటి వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడం ద్వారా 48 గంటల్లో రైతు ఖాతాల్లో చెల్లింపులు జమయ్యేలా చూడాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. "ప్రతి రైతు కష్టాన్ని గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని అన్నారు.

## అకాల వర్షాలపై జాగ్రత్తలు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ు "ప్రస్తుతం అకాల వర్షాల పరిస్థితి ఉండటంతో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ధాన్యం తడవకుండా టార్ఫాలిన్‌లు ముందుగానే సిద్ధంగా ఉంచాలి" అని సూచించారు.అలాగే సన్న, దొడ్డు రకాల వడ్లను వేర్వేరు కేంద్రాల్లో కొనుగోలు చేయాలని ఆదేశించారు."లారీలు, డ్రైవర్లు, కూలీల కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు చేయాలి. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి" అని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం(ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు) "ఈ వానాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 66.80 లక్షల ఎకరాల్లో వరి సాగు, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉందని తెలిపారు. 8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది" అన్నారు.గ్రేడ్-ఏ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369, సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ ఇవ్వబడుతుందని తెలిపారు. "తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి" అని రామకృష్ణ రావు స్పష్టం చేశారు.



## జగిత్యాలలో 421 కేంద్రాలు సిద్ధం

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. "వానాకాలం ధాన్యం సేకరణకు 421 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో 283 ఐకెపి, 137 మెప్మా ఆధ్వర్యంలో ఉండనున్నాయి" అన్నారు.జిల్లాలో 7.5 నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.

"రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రతి మండలంలో సమీక్షలు నిర్వహించి, కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తాం" అని కలెక్టర్ తెలిపారు.రైతుల వివరాలను పీఓఎంఎస్‌లో ముందుగానే పొందుపరచడం ద్వారా చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

## గోడపత్రిక ఆవిష్కరణ

సమీక్ష అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ కనీస మద్దతు ధరల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత, ట్రైనీ అదనపు కలెక్టర్ కన్నం హరిణి, డీఆర్డీవో రఘువరన్, డిసివో మనోజ్ కుమార్, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రెండవ దశ జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం



- డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశ జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురుకుప్పంఅక్టోబర్ 15:** మండలంలోని కేంద్రం లో ఉన్న డా. వై.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జీఎస్టీ 2.0 రెండవ దశ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో పన్నుల విధానం, జీఎస్టీ ప్రాముఖ్యత, ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాణిజ్య విభాగాధిపతి జీఎస్టీ 2.0 యొక్క కొత్త మార్పులు, వ్యాపార వృద్ధి పై దాని ప్రభావం, డిజిటల్ ట్యాక్స్ వ్యవస్థ సౌలభ్యాల సౌలభ్యాల గురించి ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్.డి లావణ్య కుమారి వివరించారు.అనంతరం విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు ఫోటో ప్రదర్శనలు కూడా నిర్వహించబడ్డాయి.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.చివరగా కళాశాల ప్రాంగణం నుండి భారతం మిట్ట సర్కిల్ వరకు జీఎస్టీ 2.0పై నినాదాలతో మానవహారం చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ సమన్వయకర్త, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అఅంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా ఏ.పీ..

# విశాఖ కేంద్రంగా గూగుల్ సేవలు

**ఏఐ హబ్ సాధకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్**

- వికసిత్ భారత్ దిశగా అడుగులు..
- ఆవిష్కరణల రారాజు ఏపీ సీఎం చంద్రబాబు
- దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వనున్న గూగుల్ రాక
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు (15-10-25) :** విశాఖపట్టణంలో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా రూపాంతం చెందనుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అంతేకాకుండా గూగుల్ సేవలకు విశాఖ కేంద్రంగా మారునుందని చెప్పారు. దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీర్తి గడించారని ఆయన తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ కు గూగుల్ ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా సరికొత్త అధ్యాయానికి నాంది పలకడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కీలక పాత్ర పోషించారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ కొనియాడారు. విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందాన్ని చారిత్రాత్మక ఘట్టంగా బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రకటనలో అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విశాఖలో



గూగుల్ డేటా సెంటర్ను ఏర్పాటు చేయడం ద్వారా ఆవిష్కరణలు, అవకాశాలకు ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర బిందువుగా మారనుందని, దేశానికే తల మానికం కానుందని తెలియజేశారు.గూగుల్ $15 బిలియన్లు అంటే (సుమారు ₹1,25,000కోట్ల) భారీ పెట్టుబడులతో విశాఖపట్నం ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోం దన్నారు. అమెరికా వెలుపల గూగుల్ అతి పెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ వన్ హబ్బుగా వైజాగ్ రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో టెక్ దిగ్గజాలు తమ వ్యూహాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగాను పరోక్షంగాను 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయాని ఆయన పేర్కొన్నారు. క్లౌడ్ ఆర్కిటెక్టులు, ఎంటర్ప్రైస్ కస్టమర్ల కోసం గూగుల్ క్లౌడ్ సేవలను రూపొందించడం, క్లౌడ్ మౌలిక సదుపాయాలను ఆప్టిమైజ్ చేయడంతో పాటు సైబర్ సెక్యూరిటీ , డేటా గోప్యత.., భారతదేశపు డేటా సార్వభౌ మాధికారం , భద్రత అవసరాలకు కనుగుణంగా గిగావాట్ -స్కేల్ డేటా సెంటర్ భద్రతను పర్యవేక్షిస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ వివరించారు.భారత్ లో ఆధునిక సాంకేతికత ,ఏఐ ఆవిష్కరణలు వేగవంతమవుతాయని, తద్వారా దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని అన్నారు.ఇంత భారీ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ కు రావడానికి సహకరించిన మోదీ ప్రభుత్వానికి ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియ జేశారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ దశాదిశను మార్చేందుకు గూగుల్ లాంటి సంస్థలను ఏపీకి రప్పించి, అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారాయన. ఏపీ, గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తన ఆంగ్ల భాష ప్రావీణ్యంతో సబికులను ఆకట్టుకోవడం.. తండ్రికి తగ్గ తనయుడిగా..తెలుగు ప్రజలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై లోకేష్ బాబుకున్న చిత్తశుద్ధిని తెలియజేసిందన్నారు.రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి, దీపావళి పర్వదినాన విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుతో తెలుగు ప్రజల్లో నూతన వెలుగులు నింపే దిశగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటాం

**మహేశ్వరం మండలంలో పలువురికి కెఎల్ఆర్ పరామర్శ**



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15:** ఇటీవల అనారోగ్యం కారణంగా మహేశ్వరం మండలంలో మృతి చెందిన పలువురి కుటుంబాలను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరామర్శించారు.ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలు, పిల్లల చదువుల కోసం ఇబ్బందులు లేకుండా కెఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని అన్నారు.తుమ్మలూరు గ్రామంలో మారామోని స్వాతి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినది. ఆమెకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం కేసీతండా, గంగారం తండాల్లో మునావత్ రుకాలి, రాత్లావత్ టిక్లీ మృతి చెందారు. కాంగ్రెస్ నేతలతో కలిసి లక్ష్మారెడ్డి పరామర్శించి... వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. వారు లేనిలోటు తీర్చలేమన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుడిని కోరుకున్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కిచ్చెన్న... అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తలుపులు విరగొట్టారు



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకుండా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వేళలో మద్యం ప్రియులు తాగుతూ సీసాలు వేస్తున్నారు. మరుగుదొడ్ల తలుపులను విరగొట్టడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు తెలిపారు. అదేవిధంగా నల్లలు కూడా విరగొట్టడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిచిన అధికారులను కోరారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కూడా వచ్చాయని ఆయన వివరించారు పాఠశాల ఒక దేవాలయం అని ఆయన తెలిపారు.

## నేడు కబడ్డీ జట్ల ఎంపిక



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 15 :** మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలలో ఈనెల 16న కబడ్డీ జట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు రేణుక తెలిపారు ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల్లో భాగంగా పలమనేరు డివిజన్ స్థాయిలో అండర్ 14 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంటు ఎంపిక నిర్వహించబడుతుందన్నారు ఈ పోటీలో పలమనేరు డివిజన్ కు సంబంధించిన పది మండలాల నుంచి 44 జట్టులో పాల్గొంటారని తెలియజేశారు అండర్ 17 బాల బాలికలు 55 కిలోలు లోపు బరువు కలిగి ఉండాలని అదేవిధంగా అండర్ 14 బాలురు 51 కిలోలు బాలికలు 48 కిలోలు లోపు బరువు కలిగి ఉండాలన్నారు అలాగే వారిని తీసుకువచ్చే ట్రైన్ మేనేజర్లు తప్పనిసరిగా ఫామ్ ఏ మిడ్ డే మీల్స్ అక్విటెన్స్ తప్పకుండా తీసుకురావాలని తెలియజేశారు ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేంద్ర బాబు మండల కోఆర్డినేటర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
16 అక్టోబర్ 2025


# మధ్యాహ్న భోజనంలో పురుగులు

మక్తల్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో





- రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పాఠశాలలో ఫుడ్ పైజన్ జరుగుతున్న వీడని అధికారుల నిర్లక్ష్య వైఖరి...
- ఎన్ని ఫిర్యాదులు చేసిన రాజకీయాలకు తలొగ్గి కాంట్రాక్టర్లపై చర్యలకు మొగ్గు చూపని అధికారులు....
- అధికారులు కాంట్రాక్టర్లు శ్రద్ధ వహించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిక....


**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీపీ నాయకులకు అక్కడ ఉన్న విద్యార్థులు తెలియజేసిందేమనగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అనేది వండడం లేదని మెనూ ప్రకారం భోజనం చేయకపోవడంపై ఏబీవీపీ నాయకులు ప్రిన్సిపాల్ మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై వారు మండిపడ్డారు. అనంతరం అక్కడే ఉన్న ఒక విద్యార్థి భోజనంలో పురుగు రావడం పై ఏబీవీపీ నాయకులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. అనంతరం ఏబీవీపీ నాయకులు డి ఈ ఓ కు ఫిర్యాదు చేయగా వారు ఎంఈఓ ను పంపడం జరిగింది. ఈ విషయం పై గతంలో కూడా ఎబివిపి నాయకులు పలు మార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించిన పట్టించుకొకుండా ద్వంద్వ వైఖరి పై వారు తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం మధ్యన భోజనంలో పురుగుల విషయంలో సంబంధిత వారిని శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ గారిని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు వినయ్ కుమార్, సందీప్, బంటి, ఇందు, విజయలక్ష్మి, అభి, ఆనంద్, అనిల్, నరేందర్, నవీన్, రంజిత్, మహేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 13 మంది ఉపాధ్యాయులు నియామకం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 15 :** మండలంలో నూతనంగా 13 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు ఇటీవల జరిగిన డీఎస్సీలో మండలానికి 13 మంది ఉపాధ్యాయులను కేటాయించినట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ భర్తీ జరిగినట్లు అయింది కాగా మరిన్ని పాఠశాలల్లో ఏకోపాధ్యాయ బదులు ఉన్నాయని వాటిని సైతం ప్రభుత్వం భర్తీ చేస్తుందన్న ఆశాభావంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నారు

# రిజర్వేషన్ బిల్లును చట్ట సవరణ చేసి అమలు చేయాలి




- చిలుకూరు మండల ఎమ్మార్వో కి వినతి పత్రం.. అందించిన ..సిపిఐ పార్టీ.. మరియు బీసీ హక్కుల సంఘం నాయకులు..

**నేటి సాక్షి చిలుకూరు మండలం :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా బీజేపీ అడ్డుపడటం సరికాదు లిపార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును చట్ట సవరణ చేసి అమలు చేయాలి బీసీ హక్కుల సాధన సమితి మరియు సిపిఐ పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు చిలుకూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రము లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ, అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తూ, బీసీలను విస్మరిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా, కేంద్ర ప్రభుత్వం వల్ల ఆగిపోయిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని చేసి బీసీలు కూడా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. బీసీలను ఇంకెన్నాళ్లు వెనకబడ వెనకబడేస్తారని వారిని కూడా రాజకీయంగా ఎదిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య షేక్ సాహెబ్ అలీ చిలువేరు ఆంజనేయులు రైతు సంఘం మండల కార్యదర్శి మొక్క వీరబాబు కస్తూరి వెంకటి మాచర్ల వెంకటి చేపూరి కొండలు రాజశేఖర్ రాంబాబు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ని విజయవంతం చేద్దాం

**జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్**



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 15):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు చెందిన రిజర్వేషన్ల ను అడ్డుకున్నందుకు నిరసన గా బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఈనెల 18వ తేదీ న రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని జాతీయ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి జంగ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బందును అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు వ్యాపార వాణిజ్య సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 జారీ చేసినప్పటికీ అట్టి జీవో పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని ఇది రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు నోటి కాడి ముద్ద లాగేసినట్టు భావావించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైనదని ఆయన అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికల్లో కోర్టు జోక్యం చేసుకోవడం సబబు కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ధర్మసానం పై బీసీలందరికీ అపారమైన నమ్మకం ఉందని ఆయన అన్నారు. బీసీలు అందరు కలిసి రోడ్ల పైకి వచ్చి తమ నిరసనలు తెలిపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా అత్యధిక జనాభా కలిగిన మనము మన వాటా ఏందో ఎంతో తెలుసాల్సిన అవసరం ఉందని బీసీ సంఘాలు అన్ని ఈ రోజు ఏకాదటి పై వచ్చి బంద్ కి పిలుపునిచ్చారు అని కావున మనమందరం కలిసి విజయవంతం చేసుకోవలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాహా వేడుక

- హైదర్‌నగర్ ఆర్.పి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాహా వేడుక




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 :** కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ హైదర్‌నగర్ సెక్టర్ ఆర్.పి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాహా వేడుక భగంగా, సమాజంలోని నాయకులు, అధికారులు మరియు యూ.హెచ్.డీ.ఎస్. బృంద సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పీ.ఓ. రేణుక మేడమ్ హాజరయ్యారు. హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ శివం , అంగన్వాడీ టీచర్లు, హెడ్ మాస్టర్ మేడమ్ మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 0–2 సంవత్సరాల పిల్లలకు “1000 డేస్ న్యూట్రిషన్ ” ప్రాధాన్యతపై చర్చించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా “బాలల పెంపకం”, సానిటేషన్, స్వచ్ఛతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మరియూ బాలలలో లెర్నింగ్ డెవలప్‌మెంట్, బ్రెయిన్ డెవలప్‌మెంట్ అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 80% హాజరు నమోదు కావడం ఈ కేంద్రానికి ప్రత్యేక సత్కారంగా నిలిచింది. మరియు 3%–%6 సంవత్సరాల పిల్లల అంగన్వాడీ డ్రాయింగ్ కార్యక్రమాలను ప్రదర్శించారు. తల్లిపాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అంగన్వాడీ సూపర్వైజర్, సహాయ సిబ్బంది అందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఐ సి డి స్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సి.డి.పి.ఓ. రేణుక మేడం బృందం పాల్గొన్నారు.

# సిమెంటు పిల్లర్లు వేశారు- కట్టడం మరిచారు



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకుండా గ్రామంలో మహిళా సమాఖ్య భవనం ను 2023లో పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఇట్టి భవనానికి 12 లక్షలు మంజూరు చేయడం జరిగింది. సంబంధించిన కాంట్రాక్టర్ కేవలం సిమెంటు పిల్లర్లకే కట్టి వదిలేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రాకుండ గ్రామంలో మహిళా సమైక్య భవనం పనులను సకాలంలో పూర్తి చేయాలని రాకుండా గ్రామస్తులు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన -ఎం ఎల్ ఏ



- ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన -ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్

**నేటి సాక్షి (పూరెల్ల బాపు) జగిత్యాల :** జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం, ఇందిరమ్మ ఇండ్ల కాలని నూకపల్లి లో అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులు, జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. అర్బన్ హౌసింగ్ కాలనీ శివారు లో జగిత్యాల డంపింగ్ యార్డు ను పరిశీలించి, డంపింగ్ యార్డు వద్ద నిర్మించే ప్రహరీ నిర్మాణం పనులు పరిశీలించి, డంపింగ్ యార్డు వద్ద అకాల వర్షాలు, వరద ప్రభావ ప్రాంతాలలో కల్వర్టు, పైప్ లైన్ ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించి, డంపింగ్ యార్డు కు ప్రభుత్వం కేటాయించిన 12 ఎకరాల స్థలానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా హద్దుల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్ ,కమిషనర్ స్పందన de లు మిలింద్, ఆనంద్, AE అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, నాయకులు ఖలీల్, రాజు, స్వామి, విజయ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 :** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో ఈరోజు నామినేషన్ దాఖలు చేయడానికి నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాను

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో 17.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన "కమ్యూనిటీ హాల్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, నాయకులు బాల్ రాజ్, శ్రీశైలం, వీరస్వామి, శ్రీను, నాగార్జున, మల్లేష్, దర్శన్, సత్యనారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**రాష్ట్ర జేఎంఓ సంపత్**



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయం వద్ద రాష్ట్ర జె యంవోకార్యాలయం వద్ద రాష్ట్ర జే ఎం ఓ సంపత్ సంపత్ మాట్లాడుతూ వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధి నివారణ పై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర చారి, శ్రీనివాస్, అనూష, కథలప్ప వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**గన్నేరువరం ఎస్ఐ నరేందర్ రెడ్డి**



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను గన్నేరువరం ఎస్ఐ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి లో బుధవారం రోజున వాహన తనిఖీలు చేపట్టారు. ఇతర మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేలా చర్యలు తీసుకోవడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వాహాలకు సరైన రికార్డులు లేకపోవడం పెండింగ్ చలా నాలు తదితరాలను పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని చలనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై నరేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నారు





**పేట జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్**

**నేటి సాక్షి, నారాయణపేట,అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ బుధవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ %-% డ్రగ్స్ ఫ్రీ నారాయణపేట" లక్ష్యంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కమ్యూనల్ గొడవలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సివిల్ తగాదాలలో పోలీసు జోక్యం లేకుండా న్యాయపరమైన పరిష్కారాలకే ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.జిల్లాలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ట్రాఫిక్ సిబ్బంది నియామకం చేయడంతో పాటు నూతన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు.రాత్రి పూట పెట్రోలింగ్‌ను బలోపేతం చేసి దొంగతనాలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో శాశ్వత బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం ద్వారా చట్టవిరుద్ధ రవాణాపై పట్టు సాధిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం చేపట్టబోతున్నామని మరియు జిల్లా పరిధిలో క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి త్వరలో ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే మొదట కేసు నమోదు చేసి, అనంతరం దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని ఎస్పీ గారు స్పష్టం చేశారు.మహిళల భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించి, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు పోలీసు విభాగానికి సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా ఏర్పాట్లు

- **పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా.**
- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**



**నేటి సాక్షి వికారాబాద్:** ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు, పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా.ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు.ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 1. 52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు.ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు.క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని తెలిపారు.పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదు-పాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

### వీడియో కాన్ఫరెన్స్ లో

అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి ,డీఆర్డీఓ శ్రీనివాస్ , , డీఎస్ఓ సుదర్శన్ , సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ,, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం , డీసీఓ నాగార్జున , లీగల్ మెట్రోలజి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సారంగా పాణి , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మనసులను తాకిన బీజేపీ సేవా కార్యక్రమం



- **నేరెళ్ల గ్రామంలో కెనాల్ నుండి కోతుల వాగు వరకు చెట్లు, చెదారం, పొదలను బ్లేడ్ బండితో తొలగించే మహద్భావన కార్యక్రమం ఈ రోజు విజయవంతంగా జరిగింది**

**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్న వెంటనే స్పందించిన బీజేపీ నాయకుడు కాసారపు రాజేశం గౌడ్ సేవా భావంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి అద్భుతమైన నాయకత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ రైతు అన్నదాత. వారు సుఖంగా ఉంటేనే గ్రామం సజీవంగా ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారమే మా పార్టీ ధ్యేయం. కష్టాల్లో ఉన్న రైతులు ఎదురు చూస్తే కాదు. మనమే ముందుకు వెళ్లి వారికి సహాయం చేయాలి అని అన్నారు కాసారపు రాజేశం గౌడ్ గారి ఆలోచనతో, మామిడిపల్లి రాజయ్య (కువైట్), ఇప్ప మహేష్ గార్లు కూడా ఈ సేవా కార్యక్రమంలో సహకరించారు.ఈ కార్యక్రమంలో రైతులు గొర్రె నరేష్, గొట్టే శ్రీను, గొట్టే పెద్దన్న, దాస రమేష్, మేడి సాయన్న, మేడి రాజేశం, గొట్టే నారాయణ, కూనరాపు మల్లయ్య, కోలుముల జనార్దన్, పాదం రాయలింగు, ఓజ్జల రాజేష్, పాదం రమేష్ పాల్గొన్నారు. బీజేపీ నాయకులు సామల మధుకర్, కొల రామన్న, వేముల రమేష్, జుంజూరు సంబయ్య, గంగాధరి మధు, వేముల మధు గార్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ధన్యవాదాలు తెలిపిన రైతులు

మా సమస్యను మన సమస్యగా భావించి వెంటనే చర్యలు తీసుకున్న కాసారపు రాజేశం గౌడ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి నాయకులు గ్రామాభివృద్ధికి వరప్రసాదం అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం బీజేపీ సేవా తత్వానికి నిదర్శనం గా నిలిచింది.రైతుల సంక్షేమమే నిజమైన అభివృద్ధి అని కాసారపు రాజేశం గౌడ్ గారి మాటలు గ్రామ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. చివరగా, ఆయన మాట్లాడుతూ రైతు సేవే మాకు శ్వాస. రైతు నవ్వే వరకు మా ప్రయత్నం ఆగదు అని అన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ కు కెఎల్ఆర్ హామీ

- స్థానిక ప్రజలతో కలిసి సమస్య పరిష్కరించి నవారు మల్లారెడ్డి



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 :** అల్మాస్ గూడ గ్రామ పరిధి వైస్సార్ పార్క్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి లీకేజి తో మురుగు నీరు రోడ్ పైన పారుతుండటంతో తీవ్ర ఇక్కట్ల పాలవుతున్న 24, 25 వ డివిజన్ల కి చెందిన ప్రజలు. గత నెల రోజులుగా కురు-స్తున్న అధిక వర్షాలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైన్ చిన్నదిగా ఉండటం వల్ల మురుగు నీరు పొంగి పొర్లటంతో దూరు వాసనతో భరించలేక పోతున్నామని స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి బుధవారం కొంత మంది స్థానిక ప్రజలతో కలసి సమస్యను పరిశీలించటం జరిగింద వైస్సార్ పార్క్ అంబేద్కర్ విగ్రహం పక్కన కూడలి వద్ద డ్రైనేజి మురుగు నీరు లీకవటంతో 24,25 కి చెందిన రెండు డివిజన్ల ప్రజలే కాకుండా అటు ఇటు వెళ్లే వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నెల రోజులుగా మురుగు నీరు నిరంతరం పారటం వల్ల రోడ్ పైన నాచు ఏర్పడటం తో వాహనదారులు స్లిప్ అయి కింద పడుతున్నారని .ఈ సమస్య పరిష్కారం కావాలంటే డ్రైనేజి పైప్ లు పెద్దవిగా వేయాల్సి ఉంది ఈ విషయమై స్థానిక మున్సిపల్ డీఈ వెంకన్న దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అయితే ఇందుకు సంబంధించి పైప్ లైన్ కోసం దాదాపు 25 నుండి 30 లక్షల వరకు నిధులు కావాల్సి ఉంటుంది కాబట్టి ఈ డ్రైనేజి సమస్యను మహేశ్వరం ఇంచార్జ్ కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లిగా కొత్తగా డ్రైనేజి నీరు సులువుగా పోవటానికి పెద్ద డ్రైనేజి పైప్ లు వేయిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే వంశీ నరేందర్ చంద్రం హనుమాన్ ప్రసాద్ మల్లేష్ అమరేందర్ ,జగన్, బాబ్జి ,శామ్ తదితరులు ఉన్నారు.

# అవినీతికి పాల్పడ్డ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవద్దు



- గతంలో అవినీతికి పాల్పడిన కారోబార్ ను విధుల్లోకి తీసుకోవద్దని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (బి. ఆర్. నాయక్ అక్టోబర్15 :** నర్సింహులపేట మండలం నరసింహపురం బంజర గ్రామపంచాయితీకి చెందిన కారోబార్ రామన్నబోయిన వెంకన్న సెప్టెంబర్ 01/2022న మా గ్రామానికి చెందిన నకిలీ బినామీలతో ఇన్సూరెన్స్ లు (నర్సింహులపేట ఎస్బిఐ బ్రాంచ్) నందు గ్రామ కార్యదరి సంతాకాన్ని ఫోర్జరి చేసిన దానిపై వివిధ పత్రికలలో వరుస కథనాలు రావడం జరిగింది. దీనిపై గ్రామస్తులు అందరం కలిసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినాము. 9 సెప్టెంబర్ 2025న మా గ్రామానికి చెందిన కారోబార్ ( ఎం పి డబ్ల్యూ) రావన్నబోయిన వెంకన్నను ఎంపీడీవో సమక్షంలో గ్రామసభ నిర్వహించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కారోబార్ ను గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి విధుల నుంచి తొలగించారు. తొలగించిన నాటి నుండి నేటి వరకు మా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేవు. బుధవారం అతని విధులకు తీసుకోవద్దని నరసింహపురం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మరలా తిరిగి విధుల్లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఎట్టి పరిస్థితుల్లో కారోబార్ గా విధుల్లోకి తీసుకోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన శ్రీను, నీలం ధనుంజయ్య, గుగులోతు బాబురావు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కట్లపాపారావు, కట్ల నర్సయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మారపంగు వీరన్న, కాంగ్రెస్, మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పడిశాల పరిషయ్య, గుగులోతు రవీందర్, పాపా నాయక్, కట్ల నవీన్, కట్ల రవి, సుమారు గ్రామానికి చెందిన 20 మంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయాన్ని రాతితో నిర్మించాలి

- చారిత్ర కట్టడాలకు నిలయం రాజన్న ఆలయం..
- అభివృద్ధిలో కాంక్రీటు సిమెంటు కట్టడాలు వాడితే సహించబోం..
- భక్తుల మనోభావాలకు భంగం కలిగించవద్దు..
- శైలజా రామయ్యకు.. వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పట్టణ శాఖ



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని, సిమెంటు కాంక్రీటు కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం అలగడమే కాకుండా, సుదురా ప్రాంతాల నుండి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ టిఆర్ఎస్ పట్టణ శాఖ పేర్కొంది. ఇందులో భాగంగా బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యకి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలాలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని, భక్తి భావం పెంపొందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మీడియాలో ఇటీవల మాట్లాడుతూ.. 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారు... దీనివల్ల ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

- జగనన్న సైనికులు ప్రతి గ్రామంలో తయారు కావాలి
- కమిటీలను సమన్వయకర్తలు బాధ్యతగా తీసుకోవాలి
- జిల్లా పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో వక్తల సూచన
- చంద్రగిరి నుంచి హాజరైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని, ప్రతి గ్రామంలో జగనన్న సైనికులు తయారు కావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిలు స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కమిటీల నియామకం బాధ్యత ఆయా నియోజక వర్గాల సమన్వయ కర్తలు తీసుకోవాలన్నారు. జిల్లా పార్టీ ప్రమ-ఖులు హాజరైన ఆ కీలక సమావేశంకు చంద్రగిరి నియోజక వర్గం తరపున చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరు అయ్యారు.

# ఎమ్మెల్యే గారికి నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు

**2లక్షల 50వేల రూపాయల LOC అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**నేటి సాక్షి జగిత్యాల (పూరెల్ల బాపు) :** జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బెరిగేడి నర్సయ్య నరాల సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా నర్సయ్య ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయల LOC ని కు ఈరోజు వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ గారు. 2 లక్షల 50 వేల LOC రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో సామాగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**వేతనాలు సకాలంలో చెల్లించాలి....**



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో బుధవారం సామాగ్రా శిక్ష ఉద్యోగుల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదని ఆరోపించారు ఉద్యోగులకు ప్రభుత్వం ఒకటవ తేదీ వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతి నెలలో 15 వ తేదీ దాటుతుందని ఉద్యోగులు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో వెంకట రాములు, నారాయణ శిక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందించిన బ్యాంకు మేనేజర్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన రుద్రవేణి చిన్న పోచయ్య అనే రైతు గత మూడు నెలల క్రితం అనారోగ్యంతో మరణించగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఐలాపూర్ శాఖలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ చేయించుకోవడంతో రెండు లక్షల రూపాయల చెక్కు మంజూరు కావడంతో అట్టి చెక్కును బుధవారం యూసుఫ్ నగర్ గ్రామంలో మహిళా సంఘ సభ్యుల సమావేశంలో పోచయ్య భార్య భూమక్కకు అట్టి చెక్కును అందజేసిన చేసిన బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్ , జిల్లా గ్రంధాల సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్ మరియు బీసీ సెల్ అధ్యక్షులు ముఖ్యర లింబాద్రి ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మరియు నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. మహిళా సంఘ %జూా% లు మాధురి, సమీనా ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపు సురేష్ నాయకులు చొప్పరి నారాయణ మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- సర్క్యులర్ ఎకానమీ పై విస్తృత ప్రచారం చేయాలి : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య
- తిరుపతి జిల్లాలో సర్క్యులర్ ఎకానమీ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభం: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, అక్టోబర్ 15 :** సర్క్యులర్ ఎకానమీ పై విస్తృత ప్రచారం చేయాలి అని, వ్యర్థమే వనరు – సర్క్యులర్ ఎకానమీ ద్వారా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య తెలిపారు.బుదవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ మరియు వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025%-%30 పై బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ మౌర్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ రాజశేఖర్ తో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ మాట్లాడుతూ.. ఇంత అందమైన జిల్లా కలెక్టరేట్, తిరుపతి నగర అభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ దిశగా తీసుకుంటున్న అడుగులు చూసి సంతోషంగా ఉందన్నారు. . మనం ప్రతి వస్తువుని వ్యర్థం అని కాకుండా వనరుగా చూడాలి," అని పేర్కొన్నారు. పట్టణాల వ్యర్థ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని వాటిని సరైన విధంగా రీసైకిల్ చేయడం అవసరమని తెలిపారు. ఇటుకలు, ఇసుక, కంకర వంటి పదార్థాలుగా మళ్లీ వాడుకోవచ్చు. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేసి రీసైక్లింగ్ పాలసీని రూపొందించింది. ఇది దేశంలోనే మొదటి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. చికెన్, ఫిష్ షాప్స్ లో వచ్చే వ్యర్థాలను ఫిష్ మీల్ లేదా ప్రోటీన్ ఫీడ్ గా మరియు రొయ్యల వ్యర్థాల నుంచి కైటిన్ అనే విలువైన పదార్థం తీసి ఆరోగ్య ఉత్పత్తుల్లో వాడుతున్నారు. "సర్క్యులర్ ఎకానమీ అంటే వ్యర్థం అనేదే ఉండకూడదని ప్రతి వస్తువును తిరిగి వాడటం, పునర్నియమించడం మన బాధ్యత అని దీని వల్ల ఆర్థికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు, పర్యావరణ పరిరక్షణ ఈ మూడు లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ, అగ్రికల్చరల్ యూనివర్సిటీలు పౌల్ట్రీ వేస్ట్ లేదా వ్యవసాయ వ్యర్థాలపై పరిశోధన చేసి, రైతులకు ఉపయోగపడే మోడల్స్ సృష్టించాలి," అని సూచించారు. "ప్రతి మనిషి తన ఇంటి ముందు చెత్త వేయకూడదని, 'స్వచ్ఛతే స్వస్థతకు మార్గం' అనే భావనను మనమందరం మనసులో నిలుపుకోవాలని, పాఠశాల స్థాయినుంచే ఈ చైతన్యం పెంచాలి అని ఆయన పిలుపునిచ్చారు. సర్క్యులర్ ఎకానమీని సమగ్రంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బృందంలో పరిశ్రమలు, వ్యవసాయం, మున్సిపల్ శాఖలు, విద్యా సంస్థలు కలిసి పని చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. "రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సృష్టి దిశగా ఇది మొదటి అడుగని గౌరవనీయ ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఈ దిశగా జిల్లాలో సుస్థిర పర్యావరణం, పరిశ్రమలకు అనుకూలమైన ఎకో సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాము" అని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమల శాఖ , ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ద్వారా ఇప్పటికే పలు మార్గదర్శకాలు, ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో పెద్ద మొత్తంలో భూమిని గుర్తించి, సర్క్యులర్ ఎకానమీ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే పెద్ద మొత్తంలో భూభాగాన్ని గుర్తించి ఒక సుస్థిరమైన సర్క్యులర్ ఎకానమీ పార్కును ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాము. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర%-%స్వచ్ఛ నగర్ కార్యక్రమం కోసం తిరుపతి నగరాన్ని సందర్శించినప్పుడు తూకివాకం వద్ద సమగ్ర వ్యర్థ నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారని ఆ సందర్భంగా వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, జీవ వాయు ఉత్పత్తి కేంద్రం, పదార్థ పునరుద్ధరణ కేంద్రం మరియు నిర్మాణ వ్యర్థ ప్రాసెసింగ్ కేంద్రం వంటి సదుపాయాలను చూపించామన్నారు.ఆ సందర్శనలో గౌరవనీయ ముఖ్యమంత్రి గారు తూకివాకాన్ని దీర్ఘకాలిక సమగ్ర "వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం" మరియు "సర్క్యులర్ ఎకానమీ పార్క్"గా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఆ దిశగా చర్యలు ప్రారంభించబడినవని, రామాపురం ప్రాంతంలో వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఇప్పటికే ఏర్పాటు చేయబడిందని అన్నారు. మరొక సర్క్యులర్ ఎకానమీ పార్క్ శ్రీకాళహస్తి–నాయుడుపేట రహదారి సమీపంలోని పోలి గ్రామం వద్ద ృ విశాఖపట్నం–చెన్నై పరిశ్రమల కారిడార్ మార్గంలో ృ ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్లు, నాగేశ్వర రాజు, డి పి ఓ సుశీలాదేవి, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్ , సంబంధిత తదితరులు పాల్గొన్నారు

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన-ఎమ్మెల్సీ ఎల్ రమణ



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు)జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లాకు చెందిన పదిహేను మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2,65,500/- రూపాయలు విలువగల చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో BRS పట్టణ మరియు మండల అధ్యక్షులు గట్టు సతీష్,తేలు రాజు,అల్లాల ఆనంద్ రావు, బార్కం మల్లేశం,పాక్స్ ఛైర్మెన్ అయిల్నేని సాగర్ రావు,సాగి సత్యం రావు, లౌడ్యా సురేందర్ నాయక్, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము,వనమాల నిరంజన్ ,కుడిక్యాల సర్వేశ్వర్,ఆరవెల్లి లక్ష్మణ్,పులి మల్లేశం గౌడ్,గంగిపెల్లి వేణుమాధవ్,పడిగేల గంగారెడ్డి , అత్తినేని నరేష్,చిగుళ్ల భగవాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గ్రామంలో మంజూరైన 40 ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కోరుట్ల మండల ఎంపీడీవో వి. రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి వారం ఇంటి నిర్మాణ దశలను బట్టి బిల్లులను చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు యూసుఫ్ నగర్ లో 2 ఇండ్లు స్లాబ్ పూర్తి 8 ఇండ్లు గోడల వరకు 18 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మణాలు పూర్తి అయినట్లు తెలిపారు.ఇప్పటివరకు 17 ఇండ్లకు బేస్మెంట్ లెవెల్, పేమెంట్లు చేశామన్నారు. మిగతా లబ్ధిదారులకు కూడా త్వరలో బిల్లులు చెల్లిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల చెల్లింపులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కలిసి పాల్గొన్న జిల్లా గ్రంథాల సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ ,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపు సురేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సంకీర్తన లో పాల్గొన్న..

**ధన్వాడ శ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి భజన బృందం**



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ శ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి దేవస్థానం భజన బృందం . తిరుమల తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పాల్గొనడం జరిగింది. భజన మండలి అధ్యక్షులు పటేల్ నర్సింలుగారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తిరుమల తిరుపతి అఖండ రినామ సంకీర్తన భజన కార్యక్రమంలో పాల్గొంటున్నామని సంవత్సరంలో రెండుసార్లు తిరుమల తిరుపతి ఆహ్వానం మేరకు భజన బృందం 15 మంది సభ్యులు పాల్గొంటున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు ,వర స్వామి, అనిల్,అర్జున్, వెంకటయ్య, గణేష్ ,అర్జున్, సుభాష్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రులను కలిసిన జువ్వాడి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు బుధవారం సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ పలు సమస్యలును పరిష్కారించాలని కోరారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ కలసి నియోజకవర్గ అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రులు నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు కావున రైతులు ఎవరూ కూడా దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు.

# అంతర్గం లో జాతీయ పశు వ్యాధుల నిర్మూలన కార్యక్రమం



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల :** జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధుల నిర్మూలన కార్యక్రమం, ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొని పశువులకు టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతర్గం గ్రామంలో 12 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి,అంతర్గం ప్రైమరీ స్కూల్ లో మాజీ రాష్ట్రపతి,భారత రత్న అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి,మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా శాఖ ఆద్వర్యం లో పాఠశాలలో పోషణ మాసం,సీమంతం, అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొని,మహిళల చేసిన న్యూట్రిషన్ పిండి వంటకాల స్టాల్ ను సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, Mro వరందరన్, mpdo రమాదేవి, meo గంగాధర్, mpo రవిబాబు, CDPO మమత,ప్రిన్సిపాల్ మహిపాల్,డా.ప్రకాష్,tngo నాయకులు నాగేందర్ రెడ్డి, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కూర్ గ్రామంలో విద్యుత్ అధికారుల పొలం బాట




**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)అక్టోబర్ 15 :**సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు బుధవారం మండలంలోని ఉత్కూర్ గ్రామంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు, లూస్ లైన్స్ సరిచేశారు. అనంతరం ఏ డి ఈ ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందియడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ గణేష్, నర్సింగ రావు, సత్యనారాయణ, రవికుమార్, రాజమౌళి మరియు స్థానిక విద్యుత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
16 అక్టోబర్ 2025



# మహబూబాబా ద్ పోలీస్ శాఖలో కుల వివక్ష

- ఎస్టి ఉద్యోగిపై రెడ్డి అధికారి దౌర్జన్యం?
- కానిస్టేబుల్ ను బదిలీ చేయించిన అధికారి?
- ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి ఎక్కడైనా అవమానం జరుగుతుంది.

**నేటి సాక్షి మహబూబాబా ద్ (బి. ఆర్. నాయక్ ) అక్టోబర్ 15 :** మహబూబాబా ద్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఓ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ పోలీస్ అధికారి కులం పేరుతో ఉద్యోగులను దూషిస్తూ అవమానిస్తున్నట్లుగా ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. ఎస్టి పోలీస్ సిబ్బందిపై దాడికి ప్రయత్నం చేసినట్టుగా కూడా విశ్వసనీయంగా తెలుస్తుంది. సదరు అధికారి కులం పేరుతో దూషణలకు దిగుతున్నట్టుగా బాధితులు ఉన్నంత అధికారులకు ఫిర్యాదు చేయడం ఇప్పుడు మహబూబాద్ జిల్లాలో పోలీస్ డిపార్మెంట్లో కలకలం జరుగుతుంది. డోర్నకల్ నియోజకవర్గంలో ఓ పోలీస్ స్టేషన్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అధికారి వ్యవహారం ఇప్పుడు చర్చనీయాశంగమైంది. ఎస్టి సామాజిక వర్గానికి చెందిన కానిస్టేబుల్ కులం పేరుతో హింసించడమే కాకుండా దాడికి ప్రయత్నించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు బాధిత ఉద్యోగిపై అదే పొలిటిషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తుండగా ఇటీవల వేధింపులు పెంచినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. తనకే ఎదురు తిరుగుతున్నాడని పేర్కొంటూ పేర్కొంటూ తనకున్న పలుకుబడితో సదరు కానిస్టేబుల్ను సైతం లెక్కచేయకుండా అధికారి నిబంధనల కు విరుద్ధంగా బదిలీ చేయించినట్లుగా తెలుస్తుంది. కానిస్టేబుల్ను పోలీస్ స్టేషన్ పరిధి నుంచి ఎస్పి ఆఫీసుకి ఈనెల 14 న అటాచ్ చేసినట్లుగా సమాచారం.

**గతంలో అధికారిపై ఆరోపణలు ఉన్నది.**

గతంలోనూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పోలీస్ అధికారిపై మాల సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులు ఉన్నంత అధికారులకు ఫిర్యాదు చేసినట్టుకు సమాచారం. తాజాగా మరో ఘటన రావడం గమనారం అయితే చిరు స్థాయి ఉద్యోగుల విన్నపాలు పట్టించుకోకుండా అధికారుల సంజయ్సా లకే ఉన్నత అధికారులు కట్టుబడి ఉన్నారని విమర్శలు జిల్లా పోలీస్ డిపార్మెంట్కే ఉన్నంత అధికారులపై వినిపిస్తున్నాయి. తాజా సంఘటనలో డీజీపీ దృష్టికి తీసుకెళ్లేందుకు పోలీస్ శాఖలోని ఎస్టీ సామాజిక వర్గం ఉద్యోగులు ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలుస్తుంది. కానీ దళితులు గిరిజనుల బిడ్డలంటేనే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు చాలా చులకనగా భావంగా భావిస్తున్నారని లంబాడి బిడ్డలు చర్చించుకుంటున్నారు

# మోదీ పర్యటన వల్ల ప్రజాధనం వృధా తప్ప ఒరిగిందేమీ లేదు



- వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులు సిగ్గుచేటు
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు,

**నేటి సాక్షి జూపాడుబంగ్లా అక్టోబర్ 15 :** కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోధి పర్యటన వల్ల ప్రజాధనం వృధా తప్ప ఒరిగిందేమీ లేదని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా, ప్రత్యేక హోదా మరిచి కర్నూలు జిల్లాకు ఎందుకు వస్తున్నాడని, సిగ్గుచేటు అయిన విషయమని ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా నంద్యాలలో ఆందోళన చేస్తున్న సిపిఐ,సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం పోలీసులకు తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల నాయకులు మక్బూల్ బాషా, శివతో కలిసి మాట్లాడారు.. అధికారంలోకి వచ్చిన నాటినుండి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఎంతో ప్రజలకు చెప్పాలని వారన్నారు. గత వారం రోజుల నుండి ఎన్డీఏ కూటమి మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు మోదీ పర్యటన సందర్భంగా అన్నీ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రచార ఆర్భాటాలతో ప్రజాధనం వృధా చేస్తున్నారని వారు విమర్శించారు. బలవంతంగా బస్సుల్లో ఎక్కించడానికి ప్రయత్నం చేస్తున్నారని పాఠశాలలకు సెలవులు ప్రకటించడం ఏంటని నిజంగా అభివృద్ధి చేయడానికి వస్తున్న మోదీ ఏమి చేస్తున్నారో ఏమి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని, రాయలసీమ ప్రాంత ప్రజలు త్రాగు సాగునీటికై అల్లాడుతున్నారని,ఉపాధి లేక వలస బాట పట్టారని, ఎక్కడ పరిశ్రమల్లో ఉపాధి దొరకని పరిస్థితి ఉందన్నారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభిస్తారో సమాధానం చెప్పాలని, శ్రీశైలంకు రైల్వే లైన్ మార్గాన్ని ఏర్పాటు చేయాలని, తంగేడంచ భూములను అభివృద్ధి చేయాలని, సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మాణానికి కృషి చేయాలని,విశాఖ ఉక్కు ప్రైవేటుకరణను ఆపాలని, ఉత్తరాంధ్ర రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ అందించి వెనకబడిన జిల్లాల నాదుకోవాలని ఈ సమస్యల పై కనీస అవగాహన కూటమినేతలకు ఉందా అని ప్రధానిని నిలదీసే ధైర్యం ఉంటే మోదీతో రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయింపుకు పోటీపడాలి తప్ప సభ విజయవంతం చేస్తే పేరు వస్తుందనే ఆలోచన కోసం తప్ప కూటమినేతలకు వేరే ఆలోచన లేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని నంద్యాలలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సుంకయ్య, బాబా ఫక్రుద్దీన్ లతో పాటు సిపిఎం వామపక్ష నాయకులను పోలీస్ లు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అయిన విషయమని వారు విమర్శించారు. మోడీ గో గోబ్యాక్ ఆందోళన కొన సాగిస్తామని వారు హెచ్చరించారు..

# ఎకనామిక్ సమ్మిట్ లో పాల్గొన్న న్యాయవాది అయ్యప్ప

- భారత్ రష్యా లో జరుగుతున్న ఏకనామిక్ సమీట్లో పాల్గొన్న మరికల్ న్యాయవాది అయ్యప్ప



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 15 :** ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉజ్బెకిస్తాన్ దేశంలో తస్కెంట్ రష్యా లో మాస్కో నగరంలో రష్యా భారత్ ఉజ్బెకిస్తాన్ యువజన ఎకనామిక్ సమ్మిట్ జరుగుతున్నాయి. ఈ సమావేశంలో భారతదేశం నుండి 20 మంది పాల్గొనడం జరిగింది. మరికల్ కి చెందిన అయ్యప్ప పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల మంత్రులను. రష్యా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ను. క్రిమియా ప్రభుత్వ సలహాదారులను మాస్కో నగర పాలకమండలి సభ్యులను కలవడం జరిగింది. ఇందులో ముఖ్యంగా మనదేశ విద్యార్థులకు విద్యా అవకాశాలు ఉద్యోగ అవకాశాలు నైపుణ్యం కలిగిన కార్మికులను అక్కడికి పంపాలని అధికారులు కోరడం జరిగింది. ముఖ్యంగా క్రిమియా ప్రాంత అధికారులు బంగారం తో ఆభరణాలు చేసే నైపుణ్యం కలిగిన కార్మికులు వారికి కావాలని నైపుణ్యం కలిగిన చాలా మంది కార్మికులు వారికి అవసరం ఉందని రష్యా ఉక్రెన్ యుద్ధం తర్వాత అక్కడ కార్మికుల అవసరం చాలా ఉందని ఉద్యోగ అవకాశాల కోసం మేము స్వాగతం పలుకుతున్నామని అధికారులు తెలియజేయడం జరిగింది ముఖ్యంగా ప్రఖ్యాతిగాంచిన అలుగుగా కంపెనీ ప్రతినిధులతో మన దేశ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరడం జరిగింది వారు కూడా సానుకూలంగా స్పందించి త్వరలో వాళ్లకు కావాల్సిన ఏ అంశాలు లేబర్ కావాలో తెలియజేస్తామని చెప్పడం జరిగింది.

# రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడి ఎన్నికలకు కసరత్తు




- అందరి సలహాలు సూచనలు తీసుకొని అధ్యక్ష ఎంపిక..
- ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్..

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ నియోజకవర్గ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి జిల్లా అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా మన్నే శ్రీనివాస్ మాట్లాడుతూ... భారత దేశంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహుల గాంధీ,కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారాని, కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుండి అభిప్రాయం స్వీకరించడం జరుగుతుందని, సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా బలపరచడం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుందని, బ్లాక్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరించడం జరుగుతుందని రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయ్యిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు..


# ఏపీ రాష్ట్ర గౌడ కార్పొరేటర్ చైర్మన్ గురుమూర్తి గౌడ్ శుభాకాంక్షలు

**అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానం చేసిన గౌడ సంఘం నాయకులు.**



**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 15 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్- గురుమూర్తి గౌడ్ నీ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్-కె.వెంకటేశ్వర్లు యాదవ్, నియోజకవర్గం పరిశీలకుడు దేవల్ల.మురళి లను రాష్ట్ర గౌడ సంఘ నాయకులు %డ% టిడిపి బీసీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడు, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, నాయకులు మింగి.శ్రీనివాస గౌడ్, అగస్యల. విజయకుమార్, భాష్యం లక్ష గౌడు, యాసగోని.మహేష్ గౌడు, తూడిచెర్ల నాగేంద్ర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం చైర్మన్ గా గురుమూర్తి గౌడ్ ఎంపిక అయినందుకు ఆయనకు పాములపాడు మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్, బిసి ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మింజీ.శ్రీనివాసులు గౌడ్, అగస్యల విజయకుమార్ గౌడ్, భాష్యం లక్ష గౌడ్, యాసగోని.మహేష్ గౌడ్ తూడిచెర్ల నాగేంద్ర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ లు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# జొన్నలగడ్డ రవి కుమార్ కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు



**నేటి సాక్షి పాలేరు, అక్టోబర్ 15:** సుదీర్ఘమైన రాజకీయం . ఎన్నో ఆటుపోట్లు, అవినీతి మచ్చ లేని సాధారణ నాయకుడు ,తను నమ్ముకున్న, తనను నమ్మిన నాయకుడు కోసం అలుపెరగని పోరాట పటిమ.. హంగులకు, ఆర్భాటాలకు కూసింత దూరమే .. కూసుమంచి మండలం నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు జొన్నలగడ్డ రవి కుమార్.. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.. ఆయన మంచితనాన్ని, రాజకీయ జీవితాన్ని, సాధారణ నాయకుడిగా కొనియాడుతూ పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ .. ఉన్నతమైన చదువులు చదివి వ్యక్తగత లాభం చూడకుండా పేదలకు సేవ చెయ్యాలనేదే తన లక్ష్యంగా అనుకున్న జొన్నలగడ్డ రవి కుమార్ వైపుగా సాగుతున్నారు.. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.. రాబోయే రోజుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూనేటి వెంకటరెడ్డి మృతి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 14 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బునేటి వెంకటరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూనేటి వెంకటరెడ్డి మృతి చెందడం పట్ల మరికల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పూలే భవనంలో మౌళిక వసతులు కల్పించండి

**బీసీ జేఏసీ ఆధ్వర్యంలో...మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేత**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే (బిసి భవన్)లో భవనంలో మౌళిక వసతులు కల్పించాలని బుధవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు కోల సైదులు, నల్లగంతుల నాగభూషణం, చిలుకూరి శ్యామ్, మహమ్మద్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# ఇంటి పట్టాలు తీసిస్తామంటూ లక్షలు వసూలు చేసిన విఆర్వో




- **ఇంటి పట్టాలు తీసిస్తామంటూ లక్షలు వసూలు చేసి పారిపోయిన విఆర్వో**

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 15 :** చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలో పనిచేసిన విఆర్ఓ ఇంటి పట్టాలు ఇప్పిస్తామంటూ వసూలు చేసి పారిపోయిన వైనం, ప్రస్తుతము చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం చలమంగళం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న ఈశ్వరయ్య, గతం లో చౌడేపల్లి మండలం, దిగువపల్లి గ్రామ పంచాయతీ విఆర్ ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రజల వద్ద ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ లో ఇంటి పట్టాలు ఇస్తామని ముగ్గురు మహిళలను నమ్మించి వారి వద్ద నుండి సుమారు మూడులక్షలు వసూలు చేశాడని వారు వాపోయారు. అంతే కాకుండా చాలా మంది దగ్గర పట్టా మార్పిడి చేస్తామని, పాసుపుస్తకాలు చేయిస్తామని,వన్ బి చేయిస్తామని లక్షల్లో వసూలు చేసినట్లు తెలుస్తుంది. ఈ విషయం పైన ఎన్నోసార్లు పెద్దపంజాణి మండలం తాహాశిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్ళి మహిళలు అతన్ని అడుగగా,అన్నీ అయిపోయాయి, ఇక తాహాశిల్దార్ సంతకాలు మాత్రమే పెండింగ్ ఉన్నాయంటూ నమ్మబలికి గతం లో ప్రస్తుత పెద్దపంజాణి లో పనిచేస్తున్నటువంటి తాహాశిల్దార్ గతం లో చౌడేపల్లిలో పనిచేశారు. కాబట్టి అతని వద్ద సంతకాలు చేయిస్తానని మళ్ళీ డబ్బులు వసూలు చేశాడు. ఇతని బాధితులు చౌడేపల్లి మండలం లో సుమారు ఇరవై నుండి ముప్పై మందికి పైనే ఉన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్దామంటే ఈ రోజు అయిపోయింది, అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడు. ప్రస్తుతం గట్టిగా అడుగ్గా నీ దిక్కున్న చోట చెప్పుకో అంటున్నారని బాధితులు తెలియజేశారు. ఇటువంటి గ్రామ రెవిన్యూ అధికారి వలన రెవిన్యూ వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందని, వెంటనే సదరు విఆర్ఓ ఈశ్వరయ్యను విధుల నుండి శాశ్వతంగా తొలగించి, బాధితుల వద్ద తీసుకున్న డబ్బులు అతని పియఫ్ నుండి జమ చేయాలని వారు కోరడమైనది.

# బస్సు సర్వీసును అందుబాటులోకి తేవడం హర్షనీయం




- **పుట్టిన మట్టికి సేవ చేయడానికి.. వెన్సన్ నూతన బస్సు సర్వీసును అందుబాటులోకి తేవడం హర్షనీయం : ఎమ్మెల్యే డా. థామస్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు జిల్లా** :గంగాధర నెల్లూరు నియోజకవర్గం,గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో బుధవారం వెన్సన్ నూతన బస్సు సర్వీసును రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. థామస్ బస్సు యజమాని గుణశేఖర్, సహకరించిన మహేష్ నాయుడు, తాళ్లూరి శివ నాయుడు, దేవపత్ని ధనుంజయ నాయుడు, నియోజకవర్గంలోని టీడీపీ నాయకులతో కలసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. థామస్ మాట్లాడుతూ. తనకు జన్మనిచ్చిన జన్మభూమి రుణం తీర్చుకునేందుకు.. గ్రామీణ ప్రజల సౌకర్యార్థం గతంలోనే 2 నూతన బస్సు సర్వీసులను అందించి, నేడు మళ్లీ బలిజ కండ్రిగ నుండి బెంగళూరుకు మన గ్రామీణ ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణించడానికి నూతన బస్సు సర్వీసు సౌకర్యాన్ని అందించినందుకు బస్సు యజమాని గుణశేఖర్, వారి బృందాన్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే డా. థామస్ మనస్ఫూర్తిగా అభినందించారు .ఇలా.. పుట్టిన మట్టికి ఏదో ఒక రూపంలో రుణం తీర్చుకునే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం, సలహాలు ఇవ్వడం, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు నెలకొల్పడం.. మొ. నా దృష్టికి తీసుకురండని, మనమందరం కలిసి కూటమి ప్రభుత్వం సహకారంతో వెనుకబడిన మన జీడీ నెల్లూరు నియోజకవర్గాన్ని భారతదేశ పటంలో నిలిపేలా.. అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే థామస్ పిలుపునిచ్చారు. మన జీడి నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే స్థిరమైన ఎమ్మెల్యే ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే స్థిరమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ని సీఎం గా, దేశం స్థిరమైన అభివృద్ధి చెందాలంటే.. అక్కడ కూటమి ప్రభుత్వం పెద్దలు నరేంద్ర మోదీని.. మరో 3 పర్యాయాలు గెలిపించి స్థిరమైన ప్రభుత్వాన్ని తేవడానికి ప్రతి ఓటరు మీ ఆశీర్వచనాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో మన రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు సారధ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని గుర్తు చేశారు. అలాగే.. మన జీడీ నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలంటే నాతో పాటు మీ మంచి ఆలోచనలు, మీ సహాయ.. సహకారాలు, మన నియోజకవర్గము నుండి దక్షిణాది రాష్ట్రాలలో, అంతర్జాతీయ స్థాయిలో స్థిరపడిన విద్య వేత్తలు, వ్యాపారస్తుల సహకారాలు తప్పక అందించాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో.. నాకు జన్మనిచ్చిన నా జన్మభూమి కార్వేటి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నిరుద్యోగాన్ని తప్పక పారద్రోలుతానని, మన నియోజకవర్గంలోని 6 మండలాలలోనూ మంచి.. మంచి పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మూలం చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు చెప్పినట్టు.. కలలు కనడం అంటే నిద్రపోవడం కాదు గాని, నిద్ర పట్టకుండా చేసి కన్న కలలను సాకారం చేయడమే.. దాని ఆంతర్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్పందించుకోవడం గర్వంగా ఉందన్నారు. తల్లి తన బిడ్డకు జన్మనివ్వలంటే.. 10 నెలల కాలం పడుతుందని, అలాగే మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే.. అంత మాత్రం సమయం ఖచ్చితంగా అవసరమని.. అంతవరకు కాస్త ఓపికతో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం.. నియోజకవర్గ ప్రజలకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెన్సన్ బస్సు సర్వీసు యజమాని, నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వయంగా నూతన బస్సు సర్వీసును నడిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇన్చార్జ్ రాజేంద్రన్, జనసేన ఇన్చార్జ్ యుగంధర్, మహిళ నాయకురాలు ఇందిరమ్మ తో పాటు నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.,

# హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్):** జూబ్లీహిల్స్ లో జూబ్లీహిల్స్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గారి కాంగ్రెస్ పార్టీ తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ప్రజల మద్దతు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని కాంగ్రెస్ విలువలు అభివృద్ధి ప్రజల సంకల్పం ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# సిపిఆర్ పై అవగాహన సదస్సు



**నేటి సాక్షి, వెల్గటూర్ జగిత్యాల :** జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెల్గటూర్ మండల వైద్యాధికారిని డాక్టర్ తేజశ్రీ, ఎండపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ లవ కుమార్ గారి ఆధ్వర్యంలో గుండెపోటు వచ్చినటువంటి సమయంలో చేయవలసిన జాగ్రత్తలు మరియు సిపిఆర్ పై అవగాహన సదస్సు విద్యార్థులకు వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిహెచ్ఓ జగన్నాథం, ఏఎన్ఎం జయప్రద ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# 108 అత్యవసర సేవలు పకడ్బందీగా నిర్వహించాలి


**ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు**



**నేటిసాక్షి, నల్లగొండ :** జిల్లా వ్యాప్తంగా 108 అత్యవసర సేవలు నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, 108 అత్యవసర సేవల ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు అంబరు. బుధవారం జిల్లా పరిధిలోని తిప్పర్తి 108 వాహనాన్ని ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సేవలలో 108 యొక్క ప్రాధాన్యత మరియు ఔషధాల తనిఖీ, కాలం చెల్లిన మందులు, వాటి యొక్క పనితీరుని పైలెట్ శ్రీను, ఈఎంటి రమ్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ కే. సలీం, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి గ్రామంలో రేపు ఇసుక వేలంపాట

**తహశీల్దార్ శ్రీకాంత్**




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల తోటపల్లి గ్రామ పరిధిలో నిల్వ చేసిన ఆరు టన్నుల ఇసుకను గురువారం వేలం వేయనున్నట్లు తహశీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. వేలంపాట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తారని, వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 2,000 డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలంపాట పూర్తయిన వెంటనే గెలుచుకున్న వారు మొత్తం చెల్లించాల్సి ఉంటుందని తహశీల్దార్ వివరించారు. లేనిపక్షంలో డిపాజిట్ జప్తు చేసి మళ్లీ వేలం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సమయానికి హాజరై నియమ నిబంధనలకు అనుగుణంగా పాల్గొనాలని ఆయన కోరారు.

# బెజ్జంకి మార్కెట్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు**



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి బుధవారం బెజ్జంకి మార్కెట్ సెంటర్‌లో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు పరిస్థితులను పరిశీలించి, రైతుల నుండి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు ఎంపీడీవో, ఎంఆర్వో, వ్యవసాయ అధికారి, ఏపీఎం, మార్కెట్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు. సెంటర్‌లో తూకాలు, ధాన్యం నిల్వ సదుపాయాలు, చెల్లింపు ప్రక్రియలపై కలెక్టర్ సమగ్రంగా సమాచారం తీసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తూకాలు, రవాణా, చెల్లింపులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

# కొత్త కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో నేతలు




**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సంగతాన్ శ్రీజన్ అభయ" కార్యక్రమం లో భాగంగా కొత్త అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. సిద్దిపేట జిల్లా ఇంచార్జీగా ఉన్న ఏఐసిసి అబ్జర్వర్ జ్యోతి రౌటేలా ను కాంగ్రెస్ నాయకులు బుధవారం హుస్నాబాద్‌లో బెజ్జంకి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకటి రాములు, కాంగ్రెస్ నాయకుడు బైర సంతోష్ కుమార్ లు కలిసి కొత్త అధ్యక్షుల ఎంపికకు తమ మద్దతును ప్రకటించారు.

# ప్రభుత్వ పాఠశాలకు దాతల సహాయం అభినందనీయం

**మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉట్లపల్లిలో ఇటీవల పదోన్నతి పై వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎస్.కె సలిమా ప్రభుత్వ పాఠశాలకు రూ. 20వేల విలువైన టివి ను బహుకరించినట్లు మండల విద్యాధికారి బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సులభంగా బోధించడానికి, డిజిటల్ తరగతి మాదిరిగా తరగతి గదులను మార్చవలసిన సమయంలో, స్వంత ఖర్చులతో సమకూర్చడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల హాజరు పెంచుటకు మరియు వారి అభివృద్ధికి సహకరిస్తున్న హెచ్ఎం ని బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
16 అక్టోబర్ 2025




# ప్రారంభానికి ముస్తాబైన టోల్ ప్లాజా

- నేడు ప్రారంభం కానున్న నేషనల్ హైవే 340సి పనులను పరిశీలించడానికి వచ్చిన ఎన్ హెచ్ ఏఐ అధికారులు ఏపీసీజీఎం, ఏపీజీఎం లకు ఘన స్వాగతం పలికిన పి.ఎస్.కె కంపెనీ సీఈవో, పిడి



**నేటి సాక్షిపాములపాడు అక్టోబర్ 15 :** పాములపాడు , మండలంలోని, రుద్రవరం గ్రామం దగ్గర నేషనల్ హైవే 340 సి రహదారిపై అధికారుల ఆధ్వర్యంలో పి ఎస్ కే కంపెనీ వారు నిర్మించిన టోల్ ప్లాజా అన్ని హంగులతో ప్రారంభానికి ముస్తాబు అయింది. నన్నూరు దగ్గర ఈ జాతీయ రహదారి 340 సి ఏర్పాట్లను పరిశీలించడానికి ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు- న్యూఢిల్లీ నుండి వచ్చిన ఏపీసిజిఎం- వరుణ్ అగర్వాల్, విజయవాడ నుండి వచ్చిన ఏపీజిఎం- ఆర్.కె.సింగ్, పిఎస్కే వైస్ ప్రెసిడెంట్- రాజేంద్రప్రసాద్ లకు పి ఎస్ కె కంపెనీ సీఈవో- పుట్టా.ప్రసాద్, నేషనల్ హైవే పిడి-పద్మ, లు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి, ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ జాతీయ రహదారి 340 సి మీద నిర్మించిన రుద్రవరం టోల్ ప్లాజా ను పీఎం- నరేంద్ర మోడీ, సీఎం- చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి- పవన్ కళ్యాణ్ సహకారంతో నేడు నేషనల్ హైవే అధికారులు ప్రారంభం చేస్తారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారి టి.ఎల్- శ్రీనివాస్, పిఎస్కె కంపెనీ పీఎం- చంద్రమౌళి, తదితర నేషనల్ హైవే అధికారులు, పి ఎస్ కే కంపెనీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చెవిరెడ్డి కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీం అసంతృప్తి

- బెయిల్ విచారణపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు
- ఆ తీర్పు ఆర్టికల్ 21ను ఉల్లంఘించడమే అవుతుంది
- బెయిల్‌ను మెరిట్‌ఆధారంగా విచారణ చేయాలని ఆదేశం
- సుప్రీం కోర్టు తీర్పుతో చెవిరెడ్డికి లభించిన ఊరట



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**ఏపీ మద్యం అక్రమ కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.. హైకోర్టులో బెయిల్ రద్దు పిటీషన్లు తేలేంత వరకు ఏసీబీ కోర్టులో బెయిల్‌పై విచారణ జరపరాదన్న తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది.. బెయిల్ రద్దు, బెయిల్ పిటీషన్లను మెరిట్ ఆధారంగా నిర్ణయించాలని హైకోర్టుకు సూచించింది.. ఈ కేసులో వ్యక్తిగత స్వేచ్ఛ ఇమిడి వుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.. బెయిల్ కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. బెయిల్ విషయంలో వెయిట్ చేయించాలనే అంశం మంచిది కాదని చెప్పిది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించడమే అవుతుందని అభిప్రాయపడింది సుప్రీంకోర్టు. బెయిల్ రద్దు, బెయిల్ మంజూరు పిటీషన్లను మెరిట్ ఆధారంగానే నిర్ణయించాలని చెప్పింది.మద్యం అక్రమ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం చెవిరెడ్డి పిటిషన్‌ను విచారించింది. అక్రమ మద్యం కేసులో దాఖలైన బెయిల్ పిటీషన్లను విచారణ చేయవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. బెయిల్ పిటీషన్లకు ప్రాధాన్యతను కల్పించి నిర్ణయం తీసుకోవాలని, వ్యక్తిగత స్వేచ్ఛతో ముడిపడిన బెయిల్ పిటీషన్లపై హైకోర్టు ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడానికి సహేతుకమైన అంశాలు ఏవీ తమకు కనిపించడం లేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఒక వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాలని, బెయిల్ అంశంలో దానిని తప్పక పాటించాలని సూచించింది.మద్యం అక్రమ కేసులో బెయి-ల్‌పై విడుదలైన మిథున్‌రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపున సిట్ అధికారులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఆ పిటీషన్‌లోని అంశాలను ఆధారంగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవాలే కానీ మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్‌పై నిర్ణయం తీసుకునేంత వరకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు మిగతా సహ నిందితుల బెయిల్ పిటీషన్లపై విచారణ చేయరాదన్న ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని సర్వోన్నత న్యాయ స్థానం హితవు పలికింది. దీంతో విజవాడ ఏసీబీ కోర్టులో చెవిరెడ్డి బెయిల్ పిటీషన్లపై గురువారం వాదనలు జరగనున్నాయి. ఆ వాదనలు ముగిసిన తరువాత అక్కడి న్యాయమూర్తి తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. ఈ కేసుతో బెయిల్ పిటీషన్లపై ఏపీ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం ఒక కీలక సూచన చేసిందనే చెప్పవచ్చు.

# టూరిస్ట్ పోలీసులకు దిశానిర్దేశం

## పర్యాటకుల భద్రతే లక్ష్యం

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీ జ్ఞానేశ్వర్ తో కలసి ఇటీవల జిల్లాకు చెందిన "టూరిస్ట్ పోలీస్" అధికారులుగా "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్" నందు ప్రత్యేక శిక్షణ పొందిన 10 మంది పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసి, పర్యాటకులకు అత్యుత్తమ భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను తొలిసారిగా ప్రవేశపెట్టింది అని, పర్యాటకుల భద్రత, రక్షణ విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రముఖ పర్యాటక కేంద్రాలైన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, అనంతగిరి అటవీ ప్రాంతం, కోట్‌పల్లి రిజర్వాయర్ వంటి కీలక ప్రాంతాల్లో,పర్యాటకులు వచ్చే మార్గాల్లో టూరిస్ట్ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అధికారులు పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి యాత్ర ఆహ్లాదకరంగా ఉండేందుకు మార్గదర్శనం చేస్తూ, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ ఆదేశించారు.ప్రత్యేక శిక్షణలో భాగంగా అధికారులు నేర్చుకున్న కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విపత్తుల నిర్వహణ, పర్యాటక ప్రాంతాలలో నిఘా వ్యవస్థ పర్యవేక్షణ, ప్రథమ చికిత్స వంటి అంశాలను విధుల్లో సమయస్ఫూర్తిగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా, పర్యాటక ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ,ప్రత్యేక నిఘా ఉంచి, శాంతిభద్రతలను పటిష్ఠంగా కాపాడాలని స్పష్టం చేశారు. టూరిస్ట్ పోలీసులు స్థానిక అటవీ, రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, జిల్లా పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ నూతన వ్యవస్థ వికారాబాద్ పర్యాటక ప్రాంతాల ప్రతిష్ఠను ఇనుమడింపజేసి, పర్యాటకుల సంఖ్యను మరింత పెంచుతుందని ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆకాంక్షించారు.

ఇట్టి కార్యక్రమం లో డి ఎఫ్ ఓ జ్ఞానేశ్వర్ , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కల్లేపల్లిలో పోషణ మాసం వేడుకలు

**గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన**



**నేటి సాక్షి, బెజ్జంకి :** పోషణ మాసం సందర్భంగా బుధవారం హుస్నాబాద్ ప్రాజెక్ట్ పరిధిలోని బేగంపేట్ సెక్టార్ లెవెల్‌లోని కల్లేపల్లిలో పోషణ మాసం సెలబ్రేషన్స్ నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ, తల్లులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పిల్లలకు సమతుల్యమైన ఆహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, గర్భిణీలు మరియు బాలింతలు తీసుకోవలసిన ఆహారపు జాగ్రత్తలు వివరించారు. అలాగే పిల్లల ఆరోగ్య సంరక్షణలో తీసుకోవలసిన చర్యలు, వంటకాలలో నూనె, ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరాన్ని నిపుణులు వివరించారు. తల్లులు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి, స్థానిక పాఠశాల టీచర్లు, ఏ ఎన్ ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ మాధవ రావు తండ్రి ను పరామర్శించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఫార్చ్యూన్ సిగ్మా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మాధవరావు తండ్రి రాజేశ్వరరావు కాలు ఇన్‌ఫెక్షన్ కారణంగా చికిత్స పొందుతున్నారు ఎమ్మెల్యే పరామర్శించారు . ఆరోగ్య పరిస్థితిని వైద్యుల వద్ద అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# దాచారం క్రాస్‌రోడ్డు వద్ద నాకాబంది

**వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్**

**చలానాలు విధించిన పోలీసులు**




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి పోలీసు శాఖ ఆధ్వర్యంలో దాచారం క్రాస్ రోడ్ వద్ద నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై వెళ్తున్న వాహనాలను ఆపి, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వంటి సేఫ్టీ నిబంధనలు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలానాలు విధించగా, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం గారి జయంతి

**నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి, :** అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణంలో పుట్లూరు రోడ్ టిటిడి కళ్యాణమండపం వద్ద దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో ఆయన రాష్ట్రపతి ఏపీజే డాక్టర్ పద్మశ్రీ అవార్డు అబ్దుల్ కలాం గారి పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ప్రెసిడెంట్ దూదేకుల కోటేగంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీ వి హుస్సేన్ పీరా (తాళ్ల పొద్దుటూరు),, గౌరవ అధ్యక్షులు సంఘం ఫక్రుద్దీన్, గౌరవ అధ్యక్షులు సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షులు కోటెగంటి నబి రసూల్,, గౌరవ సలహాదారుడు కడియాల పెద్ద హాజీ, అబ్దుల్ రజాక్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం, భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త, విద్యావేత్త మరియు భారతదేశ 11వ రాష్ట్రపతి. అక్టోబర్ 15న ఆయన జయంతిని ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఆయన రామేశ్వరంలో పేద కుటుంబంలో పుట్టి, క్షిపణి సాంకేతిక పరిజ్ఞానంలో విశేష కృషి చేసి, "మిస్సైల్ మ్యాన్"గా ప్రసిద్ధి చెందారు. రాష్ట్రపతిగా తన నిరాడంబరమైన విధానాలు, ప్రజలతో అనుబంధం కారణంగా "పీపుల్స్ ప్రెసిడెంట్"గా పేరు పొందారు.

# స్నేహితురాలు నవ్య పుట్టినరోజు సందర్భంగా చేయూత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల ఆశాజ్యోతి పాఠశాలలో చదువుతున్నటువంటి మానసిక లోపం విద్యార్థులకు, సంతోష్ నగర్ కి చెందిన కొండేటి వెంకట్ రెడ్డి-పుష్ప దంపతుల కుమార్తె నవ్య పుట్టినరోజు సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని, అరటిపండ్లను పాఠశాల విద్యార్థులకు స్నేహితురాలు ప్రణతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణతి మాట్లాడుతూ, నా మిత్రురాలు నవ్య పుట్టినరోజు వేడుకలను పిల్లలకు చేయూతనివ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటిమానసిక విద్యార్థులకు పంచడం పూర్వజన్మ సుకృతం అనుకుంటా, నాకు ఈ అవకాశం కల్పించిన నా స్నేహితురాలు నవ్యకు, ఆమె తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎప్పుడైనా అవకాశాలు ఉంటే ఇలాంటి చిరంజీవిలకు సహాయం చేయాలని కోరుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా, పిల్లలకు చేయూతనివ్వాలని వారు కోరారు. ఈ అవకాశం కల్పించిన పాఠశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతనబోయిన వెంకటయ్య, మంగ, ఆశాజ్యోతి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## వరిగుంతంలో ఘనంగా సిల్వ వెలుగు ఆరాధన కార్యక్రమం



**నేటి సాక్షి కొల్చారం, అక్టోబర్ 15 :** మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో గృహ వెలుగు సిలువ ఆరాధన కార్యక్రమం బుధవారం సాయంత్రం చిన్నగంపూర్ ఫాస్టేట్ ఇంచార్జ్ దైవ సేవకులు జకరయ్య , వరిగుంతం పాస్టర్ రాజయ్య, వరిగుంతం, ఫాస్ట్ ట్ మెంబర్లు ఆకుల పెంటయ్య సంపత్ కుమార్ స్టువర్డ్ నీరు దుర్గయ్య, కమిటీ మెంబర్లు పుట్లగళ్ల ఏవన్ , స్త్రీల మైత్రి సెక్రెటరీలు ఆకులు లావణ్య , కుట్లగుళ్ల సప్న, తిమ్మ గళ్ళ జ్యోతి, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నగనాపూర్ , దేవులపల్లి వరిగుంతం గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సిలువ చుట్టూ తిరుగుకుంటూ పాటలు పాడుకుంటూ క్యాండిల్స్ వెలిగించి గృహ వెలుగు సిలువ ఆరాధన కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

## పశు సంరక్షనపై రైతులకు గ్రామస్థులకు అవగాహన కల్పించాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండల పరిధిలోని యాదగిరిపల్లి గ్రామంలో పశువైద్య మరియు పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పశువులకు టీకాలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, పశు సంరక్షనపై రైతులకు, గ్రామస్థులకు అధికారులు తగిన సూచనలు, జాగ్రత్తలు వివరించాలని ఆదేశించారు. రోజు రోజుకి యంత్రాలకు, కృత్రిమ వస్తువులకు అలవాటు పడిపోతు గ్రామాలలో కూడా పశువుల పెంపకం రోజు రోజుకు తగ్గిపోతుందని, పశు వుల పెంపకం వలన కలిగే లాభాలను కూడా ప్రజలకు తెలియజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం సేకరణ కోసం 421 కేంద్రాల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ట్రైని అదనపు కలెక్టర్ కన్నం హరిణి,డిఆర్డివో రఘువరన్, డిసివో మనోజ్ కుమార్




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**ఈ వారంలో జిల్లాలో వరి పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఖరీఫ్ వానకాలం వరి పంట ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 421 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు 7.50 నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.సహకార సంఘాల ఆధ్వర్యంలో 283 ఐకెపి 137 మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.కేంద్రాల నిర్వహకులు రైతుల వివరాలు ముందుగానే తీసుకోవాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.అధికారులు మండలాల వారీగా సమావేశంలో ఏర్పాటు చేసి సంబంధిత నిర్వాహకులకు తగిన సూచనలు ఇవ్వాలని కోరారు.రైతుల వివరాలను పిఓఎంఎస్ లో పొందుపరిచే ప్రక్రియ పై అవగాహనా శిక్షణ ఇదివరకే ఇచ్చామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని రైతులు ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని సూచించారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కనీస మద్దతు ధరల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ట్రైని అదనపు కలెక్టర్ కన్నం హరిణి,డిఆర్డివో రఘువరన్, డిసివో మనోజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఆర్ టివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిసి బందును విజయవంతం చెయ్యాలి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని గొల్లపల్లి మండలం లోని బిసి కుల సంఘాల,ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతుగా మండలంలోని బీసీ కుల సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల బీసీ నాయకులు మండల కేంద్రంలోని వైశ్య భవనంలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బీసీ జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు మండలంలోని అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రం తో పాటు మండలంలోని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, వివిధ రంగాలవారు బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బీసీ కుల సంఘాల ప్రతినిధులు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి ఆచరణీయం

- నా జీవితాంతం మిస్సైల్ మెన్ ఆదర్శాలు కొనసాగిస్తాలి
- కలాంతో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకున్న కిచ్చెన్న



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 :** పేద విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చే లీడ్ ఇండియా కెఎల్ఆర్ ట్రస్ట్ స్థాపనకు స్ఫూర్తి మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం గారేనని కెఎల్ఆర్ ట్రస్ట్, లీడ్ ఇండియా సంస్థల అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.దివంగత నేత ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా గత స్మృతులను లక్ష్మారెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కలాం స్ఫూర్తితోనే లీడ్ ఇండియా ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు. సేవకుడే నాయకుడు: కెఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ చేస్తూ.... అనేక మంది అనార్తులు, పేదలకు సహాయ, సహకారాలు అందిస్తున్నామని కిచ్చెన్న గుర్తు చేసుకున్నారు. మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి, ఆదర్శాలు నా జీవితాంతం కొనసాగిస్తానని కెఎల్ఆర్ అన్నారు.

# నేడు గజ్వేల్ లో "వేలూరు ఆత్మహత్యల గోస పుస్తకావిష్కరణ"



- హాజరుకానున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు వీరేందర్
- మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహణ

**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 15 :** ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవి, రచయిత పులి రాజు రచించిన "వేలూరు ఆత్మహత్యల గోస" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహన కమిటీ పేర్కొంది. ఈ మేరకు బుధవారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో పుస్తకావిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా 15, 20 సంవత్సరాలలో ఐదారు మంది రకరకాల కారణాలతో ఆత్మహత్య చేసుకుంటారు. కానీ సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, వేలూరు గ్రామంలో 20 సంవత్సరాలలో 51 మంది ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరమని, అందులో 44 మంది రైతులు, ఇందులో యాదవ సామాజిక వర్గం 20 మంది మొదటి స్థానంలోనూ, దళిత సామాజిక వర్గం 12 మంది రెండవ స్థానంలోనూ ఉన్నారనీ తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న వారిలో 42 మంది పురుషులు 9 మంది స్త్రీలు ఉన్నారు. ఈ గ్రామంలోని ఆత్మహత్యలను చూసి చలించిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త పులి రాజు ఆ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల దగ్గరికి వెళ్లి ఆత్మహత్య చేసుకోవడం గల కారణాలను విశ్లేషించి దానికి అక్షర రూపం దాల్చారు. "వేలూరు ఆత్మహత్యల గోస" అనే పుస్తకంలో వారి యదార్ధ ఘటనలను వివరించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని తేదీ.16న గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటకు గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వీరేందర్, కార్గిల్ యుద్ధ వ్యూహకర్త డాక్టర్ %+.జీ%. రావు, మరియు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్ది రాజు మరియు వేలూరు ఆత్మహత్య బాధిత కుటుంబాలను చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింపబడుతుందనీ తెలిపారు. కావున రైతులు, రైతు అభిమానులు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత పులి రాజు, జర్నలిస్టులు ఎల్లారెడ్డి, దాసరి కృష్ణ, కిరణ్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మల్లికార్జున్, కనకయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్, ఉమర్, గంగిశెట్టి నర్సింలు, సామాజిక కార్యకర్త కళాధర్, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కృషి చేస్తా- ఎంఈఓ సైదులు



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 15 :** ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎంఈఓ సైదులు పేర్కొన్నారు. ఇంతకుముందు ఎంఈఓగా పనిచేసిన మాధవరెడ్డి పదవి విరమణ చేయడంతో నూతనంగా జగదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సైదులు ఎంఈఓ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందెల కృషి చేస్తానని నిరంతరం బడుల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. నూతనంగా ఎంఈఓ ఒక బాధ్యత తీసుకున్న సైదులుకు టిపిటిఎఫ్, పిఆర్టీయూ, యూటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు శంకర్, సత్తయ్య, వెంకటేశం, వెంకట్రామిరెడ్డి, బొద్దునాయక్, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్, రాంచంద్రం, దయానంద్, గోవర్ధన్, కరుణాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.